

పండుగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనాలు

- ఆత్మీయ సమ్మేళన జిల్లా ఇన్‌చార్జి అరికెల నర్సారెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలు ఒక పండుగ వాతావరణంలో జరగాలని ములుగు జిల్లా ఆత్మీయ సమ్మేళన ఇంచార్జ్ అరికెల నర్సారెడ్డి, మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం పార్టీ ములుగు జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కుసువ జగదీశ్వర్ అధ్యక్షతన జిల్లా కేంద్రం లోని డీఎల్ఆర్ ఫంక్షన్ హల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో నియోజకవర్గాల వారిగా పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేసి ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు, విద్యార్థులను యువకులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో జంక్షన్‌ల వద్ద జరిగిన అభివృద్ధి నాడు- నేడు ఏ విధంగా జరిగిందో అర్థమయ్యేలా నాడు-నేడు అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలు సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్ ,మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, ములుగు జిల్లాలోని అన్ని మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, రమణారెడ్డి సాయికుమార్ ,సునీల్ కుమార్, దండుగుల మల్లయ్య, కుడుము లక్ష్మీనారాయణ, వేణు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి జెడ్పీటీసీలు సకినాల భవాని రుద్రమదేవి ఎంపీపీలు గంద్ర కోట శ్రీదేవి సుధీర్, బుర్రి రజితసమ్మయ్యఅంతటి విజయ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లబుచ్చయ్య, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు పోరిక విజయ రామ్ నాయక్, నియోజక వర్గ యువజన విభాగం సమన్వయ కర్త మహేష్, వివిధ మండలాల చైర్మన్లు, ములుగు వ్యవసాయ డివిజన్ ఆత్మ చైర్మన్ చక్రపాణి, వివిధ మండలాల సీనియర్ నాయకులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేందర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పాషా, తదితరులు పాల్గొన్నారు.



విద్యాభివద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నాం

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తూ నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో అభ్యుదయ కాలనీలో రూ.50 లక్షలతో మన ఊరు మనబడి కార్యక్రమంలో పూర్తి అయిన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.72కోట్లు ఇందుకు కేటాయించారన్నారు. మొదటి విడత ములుగు జిల్లాకు రూ.25 కోట్లు కేటాయించి పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో సుమారు రూ.10 కోట్ల పనులు పూర్తి కాగా మిగతా పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన 125 పాఠశాలల్లో కిచెన్ షెడ్, తాగునీరు, డ్యూయల్ డేస్కులు బ్లాక్ బోర్డ్స్ చుట్టూ ప్రహరీల నిర్మాణం వంటి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పన జరిగినట్లు తెలిపారు. నెలాఖరులోగా మిగతా పనులను పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా (ప్రభుత్వ పాఠశాలకు పంపాలని సూచించారు.

పస్రా పరిధిలో 8 వివో సంఘాల పరిధిలో 20013 సంఘాలు 200143మంది మహిళా సభ్యులు ఉండగా వారికి రూ.53లక్షల32 వేల బ్యాంకు లింకేజీ వడ్డీ రాయితీ లభించినట్లు మంత్రి రాథోడ్ తెలిపారు. మహిళల అభివద్ధికై సంఘాల బలోపేతం ప్రభుత్వం చేపడుతున్న అనేక చర్యలను వివరించారు. ప్రతి మహిళ ఆర్థిక భరోసా పెంచుకోవాలని సూచించారు. సంఘాలకు లింకేజీ వడ్డీ రాయితీ చెక్కులను సబ వేదిక నుంచి పంపిణీ చేశారు.

మండలంలోని బాధితులకు గర్భిణులకు పౌష్టికాహారంతో కూడిన న్యూట్రిన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి చొరవతో ఐటీడీఏ పీవో అంకిత్ ఇలా ఆలోచనతో నిధులను వెచ్చించి ఈ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు వారి ఎత్తు బరువుకు తగిన విధంగా సరైన సమతుల్యత కోసం సరైన ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నదని అన్నారు. ఐసీ డిఎస్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన బాలింతలకు న్యూట్రిషన్ కిట్లను వేదిక మీద పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సీతక్క. జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, కలెక్టర్ కృష్ణ ఆదిత్య అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటీడీఏ పీవో అంకిత్, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పానిని పాల్గొన్నారు.


ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పించాలన్నదే లక్ష్యం

రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి రహదారి రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పాపాయిపల్లి, దుంపలగూడెం, నేషనల్ హైవే నుండి ఫ్రూట్ ఫారం బిటి రహదారుల శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రతి మారుమూల గ్రామాలకు తండాలకు గూడాలకు రహదారులను నిర్మిం చేందుకు బడ్జెట్ కేటాయించి నిర్మాణాలు కొనసాగిస్తుందని అన్నారు. దీనిలో భాగంగా ఎస్టీఎస్ డిఎఫ్ నిధుల నుండి పాపాయిపల్లి ఆర్అండ్‌బి రోడ్డు మొదలుకొని దుంపలగూడెం వరకు 75 లక్షల వ్యయంతోను, గోవిందరావుపేట 163 వ జాతీయ రహదారి నుండి ఫ్రూట్ ఫారం గ్రామం వరకు 90 లక్షల వ్యయంతో బీటీ రహదారుల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా సుమారు 15 కోట్ల రూపాయల విలువైన సీసీ రహదారుల నిర్మాణం కొనసాగిందని అన్నారు. దీనిలో 8 కోట్ల రూపాయల విలువైన సీసీ నిర్మాణాలు పూర్తికవచ్చాయని అన్నారు. మరో విడత గ్రామంలో మండలంలో సిసి రహదారులు పూర్తిస్థాయిలో ఉండే విధంగా అమలు పరుస్తామని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సర్పంచి వీసం సమ్మయ్య పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



గోవందరావుపేట : అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుం టుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రంగాపూర్ పంచాయతీ పరిధిలో వడగళ్ల వానకు కాయలు రాలిన మామిడి తోటలను అధికారులు ప్రజాప్రతి నిధులతో కలిసి పరిశీలిం చారు. నాలుగు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు మండల వ్యాప్తంగా వరి మామిడి తోటల్లో నష్టం వాటిల్లిందని అధికారులు పరిశీలించడం జరిగిందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నివేది కలను ప్రభుత్వం దృష్టికి తీసుకురా వాలని సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తో మాట్లాడి నష్టపరిహారం అందెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 22 మార్చి 2023



పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ములుగు జిల్లా వ్యవసాయ అధికారి కెపి గౌస్ హైదర్ మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఎం సంతోష్‌తో కలిసి పంట క్షేత్రాలు పరిశీలించారు. వరిలో అగ్గి తెగులు ఉధృతిని గమనించారు. దీని నివారణకు ట్రేస్లో జోన్120 గ్రాములు ఎకరానికి మందును పిచికారి చేయాలన్నారు. చిరు పొట్ట దశలో వున్న వరి పొలాలకు 40కేజీ యూరియా 20 కేజీలు మూర్యెట్ ఆఫ్ పొటాష్ ఎకరానికి వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్కు కోసం భూములు ఇచ్చేదే లేదు

- ఆర్డీఓకు 100మంది రైతుల వినతి

నవతెలంగాణ-కొడకండ్ల

టెక్స్‌టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చేదే లేదని మంజూరు చేసిన పార్కును వెంటనే ఉపసంహరించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణికి వందమంది రైతులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో రైతులతో ఆర్డిఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ భూమి అయినా. ప్రైవేటు భూమైనా పార్కు కోసం భూములు ఇచ్చేదే లేదని అక్రమంగా రైతుల భూములు గుంజుకుంటే



ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమని రైతులు తమ గోడును వెలిబుచ్చారు. తాత ముత్తాతల నుండి పట్టా భూములతో పాటు ప్రభుత్వ భూములను సాగు చేసుకోవడం జరుగుతుందని అయినా భూములను ప్రభుత్వం డబ్బులు ఇచ్చినా కానీ భూములు ఇచ్చేదే లేదని తేల్చి చెప్పారు. టెక్స్‌టైల్ పార్కు కోసం పెద్ద మొత్తంలో స్థలం ఎక్కడ ఉంటే అక్కడ సర్వే చేసి పార్కు స్థలం కేటాయించాలి తప్ప గత ప్రభుత్వాలు నిరుపేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూములను లాక్కోవద్దని అన్నారు. ఏళ్ల తరబడి నుండి సాగు చేసుకుని జీవనం గడుపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనైనా భూమిని పార్కుకిచ్చేదే లేదని అన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ... రైతులు వెలిబుచ్చిన సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బలవంతంగా రైతుల నుండి భూములు గుంజుకోలేమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రమోహన్ స్థానిక సర్పంచి మధుసూదన్ పాల్గొన్నారు.

వడగండ్ల వాన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కురిసిన వడగళ్ల వాన వల్ల చేతికొచ్చే పంటలు, చాలా ఇల్లు నేలమట్టమయ్యాయని వెంటనే ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశ్వినికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఆరుగాలం కష్టపడి పండించిన పంట అంతా అకాల వడగళ్ల వర్షానికి పంటలు, ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలు దెబ్బతిన్నాయని, ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్, ఆకి నపెల్లి యాదగిరి, ఎండి బషీర్, ఆరూరి కుమార్, బోళ్ల సాంబయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతీసాంప్రదాయాలు కాపాడుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సంస్కృతీసాంప్రదాయాలను కాపాడుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవ శుభాకృతి నామ సంవత్సర నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుటకు తోడ్పడతాయని అన్నారు. మన సాంప్రదాయమైన ఉగాది పచ్చడి సేవనంలో ఎంతో సైన్స్ దాగి ఉందని వివరించారు. అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించి, కవులను, కళాకారులను, సాహితీవేత్తలను పూలమాల సల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్సు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ములకల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి, జిల్లా నాయకులు మహేందర్ , నల్ల శ్రీధర్ రెడ్డి, స్వామి, సిహెచ్ రమణరెడ్డి,రమేష్, కల్పన, నితీష్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మయ్య, సీఎంఓ కిషన్‌రావు, ఏఎంఓ లక్ష్మణ్, గిరిధర్ ఆచార్యులు పాల్గొన్నారు.

రైతులతో కుదిరిన భూనిర్వాసితుల లీజు ఒప్పందం

నవతెలంగాణ-గార్ల

రైల్వే మూడవ లైన్,సీతా రామ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి ముడి సరుకుల నిల్వ కోసం భూమి కోల్పోతున్న రైతులతో భూమి లీజు ఒప్పందం కుదిరినట్లు ఆర్డీవో కొమరయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో భూమి కోల్పోతున్న రైతులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి ముడి సరుకుల నిల్వ ఉండేందుకు రైతులు భూమి లీజు ఒప్పందానికి రైతులు ఒప్పుకున్నట్లు తెలిపారు. భూమి కోల్పోతున్న రైతుకు ఒక ఎకరానికి ఏడాదికి లక్ష నలభై వేల చెట్లు కోల్పోతే 1.85 శాతం రేటుతో ఒక్కొక్క చెట్టుకు 3959 రూపాయలు చెల్లించేవిధంగా ఒప్పందం కుదిరిందని తెలిపారు. రెండు సంవత్సరాల మేరకు లీజు తీసుకోవడం పై రైతులు ఒప్పుకోవడంతో ఇప్పంద పత్రాలపై రైతులతో సంతకాలు తీసుకున్నారు. గత రెండు పర్యాయాలు సమావేశం నిర్వహించిన



రైతులతో చర్చలు విఫలం కావడంతో మూడోసారి సమావేశంలో రైతులతో ఈ ఒప్పందం కుదిరినట్లు ఆర్డీవో కొమరయ్య తెలిపారు. ఈ లీజు రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని లీజు గడువు కాలం తీరిన తర్వాత రైతులకు భూమిని చదును చేసి ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గార్ల, డోర్నకల్ తాసిల్దార్‌లు ఈ రాము, స్వాతి బిందు, ఎస్ఆర్ఆర్ ఈఈ శ్రీనివాస్‌చారి, డీఈ వెంకన్న, కిషోర్, ఏవో రామారావు, రైతులు హరీష్, ఇందిరా, జామ్లా, సత్యమ్మ తదితరులు ఉన్నారు.

27న వాహనాల వేలం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ (డిటిసి) జాకారం నందు వినియోగానికి పనికిరాని 66 వాహనాలు(ద్విచక్ర వాహనాలు 64, ఆటోస్2)పాత వాహనాలు స్క్రాప్ నిమిత్తం ములుగు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఉదయం 9 గంటల నుండి వేలం నిర్వహించబడునని వేలం కమిటీ అధికారి బి సదానందం, నోడల్ అధికారి ఎం కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వాటిని కొనుగోలు చేయు నిమిత్తం డీటీసీ జాకారంలో హాజరుకావాలని తెలిపారు. కొనుగోలు దారులు ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకొనిరావలని, స్క్రాప్ కొనుగోలు అనంతరం కమిటీ అధికారి, నోడల్ అధికారి సమక్షంలోనే విడిభాగాలుగా వేరుచేసి తీసుకు వెళ్ళవలసి ఉంటుందని, కట్టర్స్ తీసుకొని రావావలి వారు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను హెచ్చరించారు.మంగళవారం జిల్లా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య , వైద్య పోస్టులు ఖాళీలు వాటి భర్తీ, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, హాజరు , సెలవు వివరాలు వంటి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, మెరుగైన వసతులు అందించేందుకు అవసరమైన రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని



అన్నారు. దానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో నిర్లక్ష్యం ధోరణి కనిపించొద్దని, వైద్యుల అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. లేదంటే వైద్యులు, సిబ్బందిని విధుల నుండి తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ శ్రీరామ్, మెడికల్ సూపరింటెండెంట్ తిరుపతి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో....

- ప్రభుత్వ ఉపాధ్యాయుడికి 6నెలల జైలు శిక్ష, రూ.15లక్షల జరిమానా

నవతెలంగాణ - ములుగు

చెక్ బౌన్స్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయునికి 6నెలల జైలు శిక్షతోపాటు 15లక్షల జరిమానా విధిస్తూ ములుగు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి రామమోహన్‌రెడ్డి మంగళవారం తీర్పువెలువరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తాళ్లపెల్లి సురేష్ ములుగు ప్రాంతానికి చెందిన గంద్రకోట కుమార్ నుంచి 15లక్షలను అప్పుగా తీసుకున్నాడు. అప్పు తిరిగి చెల్లించే క్రమంలో సురేష్ 2012లో బ్యాంకు చెక్కును అందజేశాడు. కుమార్ చెక్కును బ్యాంకులో డిపాజిట్? చేయగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయ్యింది. దీంతో ఉద్దేశ్యపూర్వకంగానే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సురేష్ ఇలా చేశాడని 2012లో కుమార్ కర్టును ఆశ్రయించాడు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అదాలత్ లోగల కోర్టులో వాదనలు జరిగాయి. 2016లో జిల్లాల పునర్విభజనలో భాగంగా ములుగు కోర్టుకు కేసు మార్చబడింది. కాగా, లాయర్ కన్నోజు సునీల్‌కుమార్ గంద్ర కుమార్ కుమార్ తరఫున వాదనలు వినిపించగా మంగళవారం నిందితుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాళ్లపెల్లి సురేష్‌కు 6నెలల జైలు శిక్షతోపాటు 15లక్షల జరిమానా విధిస్తూ ఫస్టక్లాస్ మెజిస్ట్రేట్ రామమోహన్ రెడ్డి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని జడ్జి తీర్పులో వెల్లడించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సురేష్? గతంలో ములుగు జిల్లా వెంకటాపూర్? మండలంలో (సెకండరీ గ్రేడ్ టీచర్) ఎస్టీజీగా పనిచేశారు. కాగా, తనకు న్యాయస్థానం పట్ల పూర్తినమ్మకం ఉండి పదేళ్లుగా పోరాటం చేశానని కుమార్ తీర్పుపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

మాదిగ కళాకారులకు డప్పుల వితరణ

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని బీరెల్లి గ్రామంలో స్థానిక ఎంపిటిసి ఇర్సవడ భవాని నారాయణ, మాదిగ డప్పు కళాకారులకు మంగళవారం రూ.9,600 విలువ చేసే పన్నెండు డప్పులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా భవాని నారాయణ మాట్లాడుతూ.. ఎస్సీలు అన్ని రంగాల్లో రాణించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. సర్పంచ్ చంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ కాయితి లింగ చారి, ఉప సర్పంచ్ వంగరి అనసూర్య సదానందం, మాజీ చైర్మన్ సాంబయ్య, వార్డు సభ్యులు మంతెన శ్రీను, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పాలనలో ప్రభుత్వాలు విఫలం : గండ్ర సత్తన్న

నవతెలంగాణ-రేగొండ

పరిపాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయని రానున్న రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో ఆత్సే హాత్ జోడోయాత్ర విస్తతంగా సాగింది. సందర్భంగా రామన్నగూడెంకు చెందిన మృతుడు బాధావత్ చందు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అతని భార్యకు అందజేశారు. అనంతరం జూబ్లీనగర్, భీమ్ నగర్ తండా, రామన్నగూడెం, భాగిర్ధిపేట ఎక్స్ రోడ్, భాగిర్ధిపేట, దుంపిల్లపల్లి, గూడెపల్లి, నర్సింగాపూర్, రేపాక, రేపాకపల్లి గ్రామాలల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం కేసీఆర్ దేశ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. జూబ్లీనగర్ గ్రామంలో మిర్చి రైతులతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వాల వైఫల్యాలను రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయలనరసయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య పత్తి తిరుపతి, మేకల భిక్షపతి, బానోత్ రవీందర్, మొట్టే కిరణ్, గండి తిరుపతి, కూతురు దేవేందర్, జోరు సుదర్శన్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శలో ముందస్తుగా ఉగాది సంబరాలు

నవతెలంగాణ- కాటారం



మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాఠశాలను మామిడాకుల తోరణాలతో అలంకరించి విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలతో చేసిన వేప పూత, చింతపండు, బెల్లంతో తయారు చేసిన ఉగాదిపచ్చడ, బూరెలు పలువు రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్.. ఇంటింటికి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

గడపగ డపకు కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క కార్యక్రమాన్ని మండలవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని ఫ్రూట్ ఫారం గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీతక్క హాజరై మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవ కాశం కల్పించండని, పోడు భూములకు పట్టాలు, సొసైటీ భూములకు పట్టాలు ఇప్పిస్తామని అన్నారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. దేశం రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతున్నది అన్నారు. కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను క్షీణింప చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వరుస స్కాములు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో కవిత, విద్యార్థుల జీవితాలతో కేటీఆర్ ఆడుకుంటున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రైతన్నలకు 2లక్షల ఋణమాఫీ, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ధరణి రద్దు, పోడు భూములకు, సొసైటీ భూములకు



పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతు బంధు అందిస్తామని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

నష్ట పరిహారం అందించాలి

అకాల వర్షాలు వడగళ్ల వానలతో దెబ్బతిన్న మామిడి తోట రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో దయ్యాలవాగు సమీపంలో నష్టపోయిన పలు మామిడి తోటలను ఎమ్మెల్యే సీతక్క పరిశీలించారు. పంట నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వ్యవసాయ ఉన్నతాధికారులతో సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని అభ్యుదయ కాలనీలో మన ఊరు మనబడి పాఠశాల ప్రారంభోత్సవంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు. అనంతరం సీతక్క మాట్లాడారు. మన ఊరి మనబడిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. మహిళలు స్వశక్తి సంఘాలతో ప్రతి కుటుంబంలోనూ ఆర్థిక భరోసాతో అభివృద్ధి చెందాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా క్రాంతి పథం ద్వారా మహిళలకు పావలా వడ్డీలకు రుణాలు అందించిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, గోపిదాసు ఏడుకొండలు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, తేళ్ల హరిప్రసాద్, పాలడుగు వెంకటకష్ణ, జెట్టి సోమయ్య, తుమ్మ విష్ణు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు రసపుత్ సీతారాంనాయక్, ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అడవిపై అవగాహన అవసరం

- వన్యప్రాణి విభాగం ఎఫ్ఆర్ఓ చౌకత్ అలీ

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థి దశ నుంచే మొక్కలను పెంచడం, పెంచిన మొక్కలను కాపాడడం, అడవులను సంరక్షించడం అని విషయాలపై అవగాహన అవసరమని తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీ శాఖ అధికారి చౌకత్ అలీ అన్నారు. మంగళవారం మండలంలోని మేడారంలో పాఠశాల విద్యార్థుల తోటి ములుగు జిల్లా అటవీశాఖ ప్రవేశపెట్టిన వన దర్శిని ప్రోగ్రాం ద్వారా అడవిలో విహారయాత్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీలు అందరికీ అటవీ ప్రయోజనాలు, పర్యావరణం పరిరక్షణ, అడవులు తరుగుదల వలన కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ చౌకత్ అలీ మాట్లాడుతూ అడవుల వలన వర్షపాతం ఎలా ఉంటుందో వివరించారు. విద్యార్థులకు వివిధ మొక్కలను చూపించి అవగాహన కల్పించారు. ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యం పై ఓ డాక్యుమెంటరీని కూడా ప్రదర్శించారు. వన్యప్రా



ణులకు అటవీశాఖ అధికారులు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు లింగానాయక్, కుమార్‌స్వామి, బీట్ ఆఫీసర్ సుభాష్, రవి, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అభయ ఆంజనేయ దేవాలయం కమిటీ అధ్యక్షుడిగా సదానందం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్ర పరిధి వెంకట్రావుపల్లి (సి) గ్రామ శ్రీ అభయ ఆంజనేయ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన అంకం సదానందం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మంగళవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా అంకం సదానందం ఉపాధ్యక్షులుగా జెట్టి మొగిలి, ప్రధాన కార్య దర్శిగా మాస్ రాకేష్, సహాయ కార్యదర్శి ఈగ కోటి కోశాధికారి జెట్టి కుమార్, ప్రచార కార్యదర్శిగా చిలుకల సదానందం, మాసు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిలుకల రాజకొమురు ల్యాండ్ శివాజీ పులి రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో రూ.50వేల ఆస్తి నష్టం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన కందునూరి రాజయ్య ఇంట్లో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూటై ఇంటిలోని టివి,టేబుల్, బట్టలు, ఫ్యాన్లు తదితర సామాగ్రితోపాటు నగదు రూ. 5వేలు దగ్ధమయ్యాయి. మొత్తం రూ.50 వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు కన్నీరుమున్నీరైయ్యారు. సంఘటన స్థలాన్ని మంగళవారం ఉపసర్పంచ్ గాధం సుధాకర్, వార్డు సభ్యుడు బండ లావణ్య విష్ణు వర్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశి పరిశీలించారు. ఆర్థికంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రాస్తులు కోరుతున్నారు.



సదుపాయాల కల్పనలో లోటు ఉడొద్దు

- జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను, పరీక్ష హాలును, పరీక్షలు జరుగుతున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్‌విజిలెటర్స్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, ఉండాలని, తాగు నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్ అనుమతించొద్దన్నారు. సమీపంలో ఎటువంటి జీరాక్స్ సెంటర్లు ఉండరాదని, 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అం దించేందుకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సదుపాయం మెరుగ్గా ఉండాలని వైద్యులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మరమ్మతు, అభివృద్ధి పనులను పరి శీలించారు. రూఫింగ్, ఫ్లోరింగ్, ప్లంబింగ్, గేటు, కలరు మొదలగు అంశాలను పరిశీలించి పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వైద్యాధి కారిని, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చాలని ఆదేశించారు. కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ మధు, హెల్త్ సూపర్వైజర్ గౌరీ, స్టాఫ్ నర్స్ నీరజ, పద్మ ఫార్మసిస్ట్ వినోద్, ల్యాబ్ టెక్నీషియన్ పందు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీకాంత్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణాలను త్వరితగతిని పూర్తి చేయాలి

పాఠశాలలో పూర్తికాని నిర్మాణాలను వెంటనే పూర్తి చేస విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలోని అభ్యుదయ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాల మన ఊరు మనబడి ప్రారంభోత్సవ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు నిర్మించిన టాపులను కొంచెం ముందుకు జరిపి నిర్మించి విద్యార్థులకు అనుకూలంగా ఉంచాలన్నారు. వాటర్ ట్యాంక్ సెప్టిక్ ట్యాంక్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. మురుగునీరు బయటకు పోకుండా అవసరమైన నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి : డీపీఓ

నవతెలంగాణ- ములుగు

పెసా మొబిలైజర్ల సహకారంతో జిల్లాలోని 112 ఏజెన్సీ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) కొండ వెంకయ్య పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశపు మందిరంలో మంగళవారం పెసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అధ్యక్షతన ఏజెన్సీ గ్రామాల పెసా మొబిలైజర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకయ్య హాజరై మాట్లాడుతూ జిల్లాలో 174 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 112 గ్రామ పంచాయతీలు ఏజెన్సీ గ్రామ పంచాయతీలే ఉన్నాయన్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం- 2018 ప్రకారంగా ఏజెన్సీలో పెసా గ్రామ సభలను బలోపేతం చేయాలన్నారు. ప్రతి రెండు నెలల కొకసారి గ్రామ సభలు నిర్వహించుకొని అన్ని సమస్యలను పరిష్కరించు కోవాలని అన్నారు. అందరు గ్రామాల్లో పనిచేసి ప్రతి ఏజెన్సీ గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుకుందామన్నారు. అనంతరం జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం ఏజెన్సీలో చేపలు పట్టుకునే హక్కు గిరిజనులదేనన్నారు. గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటుకు మోబిలిజెర్స్ సహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మడి సాయిబాబు, చింత క్రిష్ణ ,డబ్బుల ముత్యాలరావు, ఇర్ప రాజు,ఇంఢ్ల సమ్మయ్య, ఇర్ప వెంకటేశ్వర్లు, కొమురం చంద్రయ్య ,వజ్జ రాజు, పూసం కార్తిక్, వట్టం సురేష్, అళ్ళెం నవీన్, చీమల లక్ష్మినారాయణ, 112 గ్రామ పంచాయతీ ల మోబిలిజెర్స్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్‌పాక, చిట్యాల, జుకల్ గ్రామాల్లోని 5గురు లబ్ధిదారులకు రూ.102500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, మంగళవారం జెడ్పీటీసీ గొర్రె సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ పేదలు ఆరోగ్యంగా ఉండటమే సీఎం కేసీఆర్ ధ్యేయమనీ, నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా ఆర్థిక భరోసా కల్పిస్తూ వైద్యానికి అయ్యే ఖర్చులను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కామిడి రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, నైన్‌పాక సర్పంచ్ తోట్ల లక్ష్మి ఐలయ్య ఎంపీటీసీ కట్టేకోళ్ళ రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టేకొళ్ల రాజు చిన్నల రమేష్ ఐలపురం రవీందర్, పాంద్రాల వీరస్వామి, ఏరుకొండ రాజేందర్, గుండ రవీందర్ పేరుమండ్ల రవీందర్, జుకాల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు కొడరి రవి, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం మహేందర్, పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, రవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



పాఠశాల స్థాయిలో గ్రంథాలయాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచాలనీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తెలిపారు. ములుగు జిల్లాలోని ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడువాయి మండలాల్లోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రంథాలయాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గోవింద్ నాయక్ హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వాటిని విద్యార్థి దశ నుంచే వినియోగించుకోవడం విద్యార్థులకు నేర్పించాలని కోరారు. ములుగు జిల్లాలోని గ్రంథాలయాలన్నింటిని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. చిన్నతనం నుండే గ్రంథాలయాలకు వెళ్లడం పుస్తక పఠనం అలవాటు చేసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్తారని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పఠన సామర్థ్యాన్ని పెంపొందింప చేయడానికి, గ్రంథాలయ పుస్తక పఠనం కోసం ప్రత్యేక పీరియడ్ కేటాయించి పఠన కార్యక్రమాన్ని తొలిమెట్టు కార్యక్రమంలో అంతర్భాగం చేశారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాల విద్యాశాఖ పాఠశాల గ్రంథాలయాలను దశలవారీగా బలోపేతం చేయడానికి ప్రణాళిక చేసిందన అన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 5000 ప్రాథమిక పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారన్నారు. రూమ్ టు రీడ్ సంస్థ వారి సౌజన్యంతో 120 కథల పుస్తకాలను, ఏడు పోస్టర్లను, ఆరు పెద్ద పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ముద్రించి పంపిణీ చేసిందన్నారు. అలాగే నేషనల్ బుక్ ట్రస్ట్ సంస్థ నుండి కొనుగోలు చేసిన 120 పుస్తకాలను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలోని గ్రంథాలయాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభావవంతంగా నిర్వహించడానికి, పఠన వ్యూహాలు, మార్గదర్శకాల కోసం ములుగు జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా కొండ్లె కష్ణమూర్తి, జెట్టి సుభాష్ వ్యవహరించగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



తల్లీబిడ్డల ఆరోగ్యాని 'మిల్లెట్స్' : లక్ష్మీకాంతం

నవతెలంగాణ - ములుగు

పోషకాలతో కూడిన ఆహారం (మిల్లెట్స్) వాడడం వల్ల ఆరోగ్యంగా జీవిస్తారని ములుగు ఎస్టీ కాలనీ అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతం అన్నారు. ములుగు ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో తల్లులు, పిల్లలకు,కిషోర్ బాలికలకు, గర్భిణీలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిల్లెట్స్ అయిన జొన్నలు,కొర్రలు,అవిశ గింజలు, పెసలు, కందులు, తదితరవి రోజు వారి ఆహారంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యం కొంత వరకు కుదుట పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్,అయాలు, తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిర్ర రాజేందర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో కొన్ని నెలలుగా బాధపడుతున్నాడు. అతని వైద్య ఖర్చు నిమిత్తం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, అతని మిత్రులు రూ.14వేలు ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రాజేంద్ర కు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు, పక్షవాతంతో బాధపడుతున్న తండ్రి, వృద్ధురాలైన తల్లి ఉన్నారు. పోషణ, భర్త వైద్యానికి చేతిలో చిల్లిగవ్వలేక సతమతమవుతూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న విషయంలో మీడియాలో వచ్చింది. తద్వారా తెలుసుకొని మానవ దక్పథంతో రాజేందర్ గురువు బొట్ల రామస్వామి తన పూర్వ విద్యార్థులకు సహాయాన్ని అందించాలని కోరారు. దీంతో ఇసునం మహేందర్,రవి శాస్త్రి, శ్రీహరి, మధు, శ్రీధర్, రాజ్ కుమార్. శ్రీకాంత్ ,అర్చన, సంపత్, అర్జున్, స్వాతి కలిసి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జి కందుకూల రాజన్న, గాడెపు కిరణ్ పాల్గొన్నారు.



ఎలికేశ్వరంలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధి ఎలికేశ్వరం గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడిపెల్లి సమ్మయ్య,గ్రామ కార్యదర్శి బల్ల సృజన్, అంగన్వాడీ సునీత, ఉపాధ్యాయురాలు, వైద్య సిబ్బంది , బీఆర్ఎస్ నాయకులు ఇమ్మడిశెట్టి రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని సురారం గ్రామంలో వందశాతం క్షయ వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తమవంతుగా కృషి చేయాలని సర్పంచ్ నాగుల లక్ష్మరెడ్డి కోరారు. మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో క్షయవ్యాధి రహిత గ్రామ నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వందశాతం క్షయ నివారనే లక్ష్యంగా ముందుకు వెల్లుతామని అన్ని వర్గాలు ప్రజలు, అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎంపీటీసీ తిరుమల,ప్రతాపరెడ్డి వార్డు సభ్యులు, ఏఎన్ఎం లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిలిచిపోయిన విద్యుత్తు ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం



కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్‌లో మంగళవారం దాదాపు మూడు గంటల పాటు విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. బారింక్ గేర్ లో సాంకేతిక లోపం తలెత్తడంతో మూడు గంటల పాటు విద్యుత్తు ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. మూడు గంటల అనంతరం విద్యుత్ ఉత్పత్తి పునప్రారంభం అయినట్లు తెలిపారు.



టెన్త్ పరీక్షలకు సన్నద్ధం కావాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఏప్రిల్ 3 నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఏకాగ్రతతో సన్నద్ధమై వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆకాంక్షించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఉర్దూ మీడియం, బాల బాలికల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్స్ అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ... పభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలలో పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలకు పదివేల రూపాయలను పారితోషకంగా ఇవ్వడం జరుగుతుందని సర్పంచ్ శ్రీపతి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, ఉపాధ్యాయులు అశోక్, శరత్, రాజునాయక్, పుణ్యవతి, స్వరూప, పాఠశాల కమిటీ చైర్మన్ నల్లబూగ ధర్మయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, కాంగ్రెస్ నాయకులు చేకుర్తి శంకరయ్య , ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని రవితేజ, దళిత నాయకులు లింగాల సమ్మయ్య, ప్రభుకుమార్, శ్రీకాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మజీద్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అక్బర్ పాషా

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మజీద్ నూతన కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అక్బర్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మజీద్ ఆవరణంలో ముస్లిం సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎస్‌డి ఉమర్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రహీం పాషా, సంయుక్త కార్యదర్శిగా ఎండి యూసుఫ్ కోశాధికారిగా మహమ్మద్ తాజుద్దీన్, గౌరవ అధ్యక్షులుగా ఎండి రాజా సాహెబ్, ఎండి అమీర్, అలీ, ఎస్‌కె అన్వర్లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మజీద్ కమిటీ ఎన్నికకు సహకరించిన ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మజీద్ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం సోదరులు మైనుద్దీన్, రాజా సాహెబ్, గౌస్ పాషా రజాక్ చాంద్ పాషా చోటే మియా తదితరులు పాల్గొన్నారు.



నూతన సీఐ వేణుచందర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వేణుచందర్‌ను జెడ్పిటీసి గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏర్కొండ గణపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శిలు ఏడుకొండ రాజేందర్, మడికొండ రవీందర్‌రావు, మన్నెం శ్రీనివాస రావు, దుప్పటి శ్రీనివాస్, గుండ రవీందర్, పాంద్రా ల వీరస్వామి కోప్షన్ ఎండీ రాజ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



రైసింగ్ స్టార్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న రేసింగ్ స్టార్ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఉగాది పచ్చడి, ఉగాది పంచాంగం ఇతర కార్యక్రమాలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కరెస్పాండెంట్ మంజుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గట్టమ్మ దేవాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ అరికెల నర్సిరెడ్డి సమీపంలోని గట్టమ్మ వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి, జడ్పిటిసి సకినాల భవాని,మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాసమళ్ళ సురేందర్ ఇతర మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,జిల్లా అధికారులు వారికి మంగళవారం ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నార్సి రెడ్డి గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్

నవతెలంగాణ-గణపురం

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పిఓ సుధీర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారావుపేట. గ్రామంలో రోడ్లు. డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ తదితర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి వాడకు చెత్త చెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు డ్రైనేజీలను క్లీన్ చేసుకోవాలన్నారు. నర్సరీలో నూరు శాతం చెట్లు బ్రతికించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీ. కారోబార్ శివుడు. తదితరులు పాల్గొన్నారు



ఆన్‌లైన్ సేవలు నిలిపివేస్తున్నాం...

- ఏపీఎంకు వీఓఎల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం తమ సమస్యలను, డిమాండ్లను పరిస్కారం చేయాలని గతంలో పలుమార్లు విన్నవించడం పాటు నిరవధిక సమ్మెలు సైతం చేపట్టిన పట్టించుకోవడం లేదని ఐకెపి వీఓఏలు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై ప్రభుత్వం చిన్నచూపు చూడ టంతో తాము ఈ నెల 21 నుంచి ఆన్ లైన్ సేవలను నిలిపి వేస్తున్నట్లు ప్రకటిం చారు. రాష్ట్ర, జిల్లా విఓఎ సంఘాల ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మంగళవారం మండల వీఓఏల సంఘం అధ్యక్షురాలు అక్కల ప్రమీల ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కొయ్యుర్ ఐకెపి కార్యాల యంలో ఏపీఎం కమలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2వరకు ఆన్ లైన్ సేవలను నిలిపివేస్తున్నామన్నారు. అప్పటి వరకు కూడా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లోని 23మంది వీఓఏలు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన

నవతెలంగాణ రేగొండ

గత నాలుగైదు రోజులుగా కురిసిన వడగండ్ల వానకు మండలంలో పలు గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి, వరి పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ పరిశీలించారు. మండలంలోని జోగయ్యపల్లి, కొడవటంచ, లింగాల గ్రామాలలో మొక్కజొన్న మిర్చి పంటలు అధికంగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, మండలంలోని ఆయా గ్రామాల్లో ఏఈవోలు పంటలను పరిశీలన చేస్తామన అన్నారు. మండలంలోని పంట పరిశీలన నివేదికను ప్రభుత్వానికి అందించి ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి రవి, జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మహేందర్, ఏవో వాసుదేవరెడ్డి స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఎంపీటీసీల పోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్‌రావు, ఏఈఓ గోవర్ధన్, గ్రామ కోఆర్డినేటర్ భాస్కర్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి.



అభివృద్ధి పనులను ఎంపీడీవో పరిశీలన

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల పరిధిలోని మేడిపల్లి, కొత్తపల్లి, బయ్యారం, మద్దులపల్లి, నస్తూర్ పల్లి వరకు జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను కాటారం ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు వాచర్లకు నాటిన ముఖ్య బతికే విధంగా చూడాలని, ప్రతి మొక్క చుట్టూ కలుపు మొక్కలు తొలగించి సాసర్ లాగా చేసి కర్ర, ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని కోరారు. ప్రతి శుక్రవారం గ్రామపంచాయతీ ట్యాంకర్‌తో వాటర్ కొట్టించాలని అన్నారు. మొక్కలు లేని చోట ఫారెస్ట్ నర్సరీ నుండి మొక్కలు తెచ్చి నాటాలని గ్రామ సర్పంచులకు, కార్యదర్శులకు సూచించారు. ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ మనోజ్, కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



నవతెలంగాణ-పరకాల

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర క్యాలెండర్ పంచాంగం మంగళవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యేశ్రీఱ ముఖ్యఅతిథిగా పంచాంగ ఆవిష్కరణకు ఆహ్వానాన్ని తెలియజేశారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం 4గంటలకి పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించబడుతున్న దశ్య భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దామెరలో పర్యటించిన డీపీఓ



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మనఊరు మనబడి పనులను, నర్సరీని డీపీవో జగదీశ్వర్ పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ నర్సరీ నిర్వహణ బాగుందని. మన ఊరి మనబడి పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ యాదగిరి ,పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ బొబ్బిలి , వన సేవక్, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

చట్టం ముందు అందరు సమానులే : ఈటెల

లిక్కర్, పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి



నవతెలంగాణ-పరకాల

చట్టం దృష్టిలో ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించాల్సిందేనని బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి నివాస కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిక్కర్ ,పేపర్ ప్రశ్నపత్రాలు లీకేజీలో అవినీతి అక్రమాలకు పాల్పడినది ఎంతటి వారినైనా చట్టం ముందు శిక్ష పడాల్సిందే అని అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గపు పాలనను, నియంత ధోరణిలో కెసిఆర్, కేటీఆర్ లు చేస్తున్నారన్నారు. బంగారు తెలంగాణలో కలుపు మొక్కల టిఆర్ఎస్ పాలన వ్యవహరిస్తున్న తీరు దేశ చరిత్రలో ఎన్నడూ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పోలీసు వ్యవస్థ మరీ అధ్వాన పరిస్థితిలో ఉండడం సిగ్గుచేటన్నారు. సీబీఐ, ఈడీలు దర్యాప్తులో ఎంతటి వారినైనా శిక్షించేందుకు వెనుకాడబోరని అందుకు బాధ్యులైన వారు స్వచ్ఛందంగా లొంగిపోతే మంచిదన్నారు. సామాన్య ప్రజల దోపిడీకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంట రైతులకు సంబంధిత శాఖ అధికారులచే అంచనా వేసి నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు. 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో స్కాములు జరిగాయని వాటన్నింటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడే ఎంతటి వారైనా క్షమాభిక్ష ఉండదని వారి పాపం, ఉసురు తప్పకుండా తగులుతుందని అన్నారు. గ్రూప్-1 పరీక్ష రాసిన అర్హులైన నిరుపేద నిరుద్యోగులకు న్యాయం చేసేలా చూడాలని కోరారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ,డాక్టర్ సంతోష్ కుమార్, జయంతిలాల్, మార్త బిక్షపతి, రాజభద్రయ్య రాజవీరు, ఎర్రం రామన్న నిరంజన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో ప్రతీ కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని హట్య తండాకు చెందిన బాదవత్ అనిల్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. అనిల్ బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వంతీసుకున్న నేపథ్యంలో మృతుని కుటుంబానికి పార్టీసభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ కు, సీఎం కేసీఆర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాదావత్ నీలమ్మ, వెంకట్రామ్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల వినతి



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 31వ డివిజన్ మహాత్మజ్యోతిరావు పూలే నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ని వారి క్యాంప్ ఆఫీస్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీసభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ కాలనిలో మౌలిక వసతులు లేక కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దాదాపు15 సంవత్సరాలుగా సుమారు 250 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. ఈ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో కాలనీవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు విన్నవించినా స్పందించలేదన్నారు. కాబట్టి ఈ సమస్యల పై ఎమ్మెల్యే గారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమరస్వామి, జెడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిలకల కొమురయ్య అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో మొక్కజొన్న పంట నేలవాలగా, పత్తి, మిర్చి, అరటి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పంట సాగుకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని, ప్రభుత్వం స్పందించి రెవెన్యూ వ్యవసాయ అధికారులతో సమగ్ర సర్వే చేపట్టి పంట నష్టపోయిన అర్హులైన రైతులను గుర్తించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

ఏప్రిల్ 5న 5 లక్షల మందితో ఢిల్లీ ముట్టడి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ సిఐటియు ఏఐకేఎస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీల పిలుపుమేరకు ఏప్రిల్ 5న 5 లక్షల మంది కార్మికులు రైతులు ప్రజలతో ఢిల్లీని ముట్టడిస్తున్నామని ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రాంనగర్ లోని సుందరయ్య భవన్‌లో ఛలో ఢిల్లీకి సంబంధించిన గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు రైతులకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలని తుంగలో తొక్కిందని, హామీలను అమలు చేయక పోగా కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు కార్మిక కోడ్లను తీసుకొని వచ్చి యాజమాన్యాలకు అనుకూలంగా లాభం చేకూరుస్తుందని ఆయన విమర్శించారు. రైతాంగానికి గిట్టుబాటుధర కల్పించడంలోనూ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలోనూ జాప్యం చేస్తుందన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర బడ్జెట్లో ని ధులను తగ్గిస్తుం దని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని అర్బన్ ప్రాంతాలకు వర్తింపజేస్తూ సంవత్సరానికి 200 పనిదినాలు రోజుకు రూ. 600 రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా రమేష్ డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని అందుకు అనుగుణంగా సమగ్ర చట్టం తీసుకురావాలని ఈ సందర్భం గా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజలు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తూ 14 రకాల వంట సరుకులను ప్రజలకు ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా రమేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి, మెట్టు రవి, పుల్ల అశోక్, ఎస్ .రజిత, ఎన్టీఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యస్థాయి పెంచేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి

కలెక్టరేట్‌లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-సుబేదారి

ప్రజల ఆరోగ్యస్థాయిని పెంచేందుకు ప్రభుత్వం అహర్నిశలు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వచీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని కుడా చైర్మన్‌సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల జీవితాలను కాపాడాలని ప్రతిఒక్కరికి సీపీఆర్ గురించి శిక్షణ ఇవ్వాలని ఉద్దేశ్యంతో సీపీఆర్ శిక్షణ కార్యక్రమమును ప్రారంభించమన్నారు. సీఎం కేసిఆర్ రాష్ట్రానికి సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో ముందున్నారని అలాగే రాష్ట్ర ప్రజల ఆరోగ్య స్థాయిని పెంచడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, గత రెండు సంవత్సరాల్లో కోవిడ్ మహమ్మారిని నియంత్రించుటకు ఎన్నో చర్యలు చేపట్టారన్నారు. అలాగే మహిళల కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్లను ప్రారంభించారని,ఈ మధ్యకాలంలో ఎక్కువగా వస్తున్న సడన్ కార్డియా కరెస్టులను దృష్టిలో ఉంచుకొని సిపిఆర్‌లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారని దీన్ని వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లి అందరికీ శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం ఒక దానికి రూ.2 లక్షలతో ఏఈడిలను బస్‌స్టాండ్‌లు, కలెక్టరేట్‌లు, రద్దీగా ఉండే మార్కెట్ లు, ఇతర పబ్లిక్ ప్లేస్ లలో అందుబాటులో ఉంచే ఆలోచన ఉందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఐదుగురు వైద్యాధికారులు మాస్టర్ ట్రైనింగ్ పొందిఉన్నారని వీరందరూ పోలీసు శాఖకు, రాష్ట్రరోడ్డురవాణాసంస్థకు, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శాఖ, డిఆర్‌డిఓ, నెహ్రూయువ కేంద్ర, అగ్రికల్చర్ శాఖలకు చెందిన అయిదుగురు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారన్నారు. ఈ సిబ్బంది వారివారి డిపార్ట్మెంట్ లోకి వెళ్లిఅక్కడ వారి సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖా ద్వారా ప్రత్యేక ప్రణాళికతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ భగీరథశిక్షణ పొందిన వైద్య అధికారులతో కలసి డెమోన్‌స్ట్రేషన్ చేసి సిపిఆర్ శిక్షణను అందించారు. సిపిఆర్ శిక్షణ అందించడంతోపాటు గుండె సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తలను, ఆహార నియమాలను వివరించారు.చీఫ్‌విప్, నగర మేయర్ ,కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు సిపిఆర్ విధానాన్ని ప్రాక్టీస్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మదన్‌మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్ఓ శ్రీవసుచంద్ర, మైనారిటీ సంక్షేమ అధికారి మేనశ్రీనివాస్, ఏడి ఎస్సీ కార్పొరేషన్ మాధవి లత , పిడి మెప్మా బద్రునాయక్ , పరకాల మున్సిపల్ కమిషనర్ శేషు, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ యాకుబ్ పాషా, పిఓ డిటిటి, సిపిఆర్ శిక్షణ నోడల్ అధికారి డాక్టర్ లలితా దేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ గీతా లక్ష్మి, మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ పద్మ శ్రీ, డాక్టర్ మంజుల, డాక్టర్ సాయి క్రిష్ణా, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, హెచ్‌డబ్ల్యు ఓ చంద్రశేఖర్, డిప్యూటీ డెమో ప్రసాద్, డిఎంహెచ్‌ఎన్‌ఓ సుశీల, సిహెచ్‌ఓ మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

10 రోజులు... రూ.26.50 కోట్లు లక్ష్యం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలో వరంగల్, హన్మకొండ, కాజీపేటతోపాటు 42 విలీన గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేయాలని నెల రోజుల నుండి రెవెన్యూ అధికారులు, ఉన్నత అధికారులు సిబ్బందికి సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో రెవెన్యూ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఇళ్లలోకి వెళ్లి పన్నులు తప్పకుండా కట్టాలని చెప్పి ప్రజలు ఇంటి పన్నులు చెల్లించేలా ప్రయత్నం చేస్తున్నారు. ఇంటిపన్నులు చెల్లిస్తే బల్దియాకు భారీ ఆదాయం రావడంతోపాటు డివిజన్‌లలో అభివృద్ధిపనులు సజావుగా చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

మొత్తం రూ.88 కోట్లు వసూలుకు రూ.61.50 కోట్లు కాశిబుగ్గ, నక్కలగుట్ట, కాజీపేట్ సర్కిల్ నుండి వసూలు చేశారని, మార్చి 31 గడువు ముంచు కొస్తుండగా మరో పదిరోజుల్లో రూ.26.50 కోట్లు వసూలు చేయాల్సింది ఉంది. ఆఫీసులో ప్రతీ ఒక్కరు విధుల్లో రాత్రి 9:30 గంటల వరకు ఉంటున్నారు. ఒక్క ఆర్ఐకి వెహికిల్ ఇచ్చి ఇద్దరు హెూంగార్డ్స్‌తో ఇంటి పన్నులు వసూలు చేయడం గమార్హం. ఇంకా పది రోజులు ఉన్నది. రూ. 29 కోట్లు వసూలు చేయాల్సిఉంది అందువల్ల సంబంధిత సిబ్బంది వెళ్లి విధుల్లో రాత్రి 9:30 వరకు ఉండటం గమనార్హం. గడువు తక్కువ రోజులు ఉండడం వలన రెవెన్యూ సిబ్బంది సరిపోకపోవడంతో వివిధ విభాగాల నుండి కూడా సిబ్బందిని తీసుకొని ఇంటి పన్నులు వసూలు చేయడం పైన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం గమనార్హం అయినప్పటికీ పేద ప్రజలు ఇంటి పన్ను కట్టాలంటే తీవ్రఇబ్బందులు పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఉన్నతమైన వర్గాల వద్ద ఇంటి పన్నులు వసూలు చేసేటట్లు చూడాలని పలువురు అనుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ గత ఏడాది కంటే ఈ సంవత్సరంలో ఇంటి పనులు వసూలు చేయడంలో అధికారులు సిబ్బంది కొంతమేరకు ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు.

తద్వారా బల్దియాకు భారీ ఆదాయం సమకూరుతున్నదని విశ్వాసనీయ సమాచారం.

టార్గెట్ పూర్తికి ప్రయత్నం చేస్తున్నాం : డిప్యూటీ కమిషనర్ జోన



ఈనెల 31 వరకు ఇంటి పన్నులు వసూలు చేయాలనే గడువు ఉంది ఇంకా పది రోజుల మాత్రమే ఉన్నది. టార్గెట్ పూర్తి చేయడానికి తమ టీం మొత్తం అహర్నిశలు రాత్రి 9:30 గంటల వరకు విధుల్లోనే ఉంటున్నాం. ఇండ్లలోకి వెళ్లి అవగాహన కల్పిస్తూ ఇంటి పనులు కట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. ఈరోజు ప్రైవేట్ కళాశాలలోని రూ.17, 78,521 లు ఇంటి పన్నులు చెల్లించారు. ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేయడం మొట్టమొదటి అని చెప్పుకోవచ్చు. ఏదేమైనా టార్గెట్ రీచ్ కావడానికి టీం సమన్వయంతో ముందుకు పోతున్నాం.

సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలుచేయాలి

రైతు సంఘాల నాయకుల డిమాండ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

సమగ్ర పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా రైతు సంఘాల సమావేశం మంగళవారం నగరంలోని అబ్బనికుంట లోగల తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు, ఈఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరగోని శంకరయ్య, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ గత నాలుగురోజులుగా కురిసిన వడగళ్ల వర్షాల వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, మిర్చి, బొప్పాయి, అరటి, మామిడి, కూరగాయల పంటలు నేలమట్టమై రైతాంగానికి తీవ్రనష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అడవి జంతువుల వల్ల రైతంగానికి తీవ్ర పంట నష్టం జరుగుతుందన్నారు. గతంలో పంట బీమా పథకం వర్తించెదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తాత్కాలిక చర్యలు కాకుండా పంట నష్టపోయిన రైతుల ఖాతాలలో నగదుజమ చేసి పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులకు రక్షణగా ఉండాలన్నారు.

అకాల వర్షాల వల్ల చిన్న సన్నకారు రైతులే కాకుండా కౌలురైతులు అధికంగా నష్టపోయారని వారిని ప్రభుత్వంఆదుకోవాలన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈనెల 24న రైతు సంఘాల ఆధ్వర్యంలో చేయబడుతున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, అఖిలభారత కిసాన్ సంయుక్త సభ జిల్లా అధ్యక్షుడు వల్లందాస్ కుమార్, అఖిలభారత కిసాన్ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సుధమల్ల భాస్కర్, ప్రభాకర్, ఐత నగేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఊరుగొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో రియాజుద్దీన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ విద్యాసాగర్ ,ఆర్ఐ భాస్కర్ రెడ్డి, హెచ్‌ఎం లక్ష్మి , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట నుంచే మొదటిసారి నష్టపరిహారం

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు ముందస్తూ పెట్టుబడి ఇస్తుందని మొట్టమొదటి సారి రైతులకు నష్టపరిహారం అందించడం అది నర్సంపేట నుంచే ప్రారంభించడం రైతులకు ఎంతో ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కిందటేడాది నర్సంపేట రైతులు వడగండ్ల వాన వల్ల పంటలను కోల్పోయి నష్టపోయారని అందులో నుంచి తేరకొక ముందే ఇటివల తిరిగి వడగండ్ల వానలు కురిసి తీరని విధంగా కోల్కోలేకుండా చేయడం బాధకరమన్నారు. నష్టపరిహారం అందించాలని తమ విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్ రెడ్డి స్పందించారని తెలిపారు. చట్ట ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పరిహారం విడుదల చేయకపోవడం రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెల్పుతుందన్నారు. రైతుల బాధలు తెల్సినవాడిగా సీఎం కేసీఆర్ రాష్ట్ర ఖజాన నుంచి నష్ట పరిహారం విడుదల చేశారని తెలిపారు. నియోజకవర్గానికి రూ.8,89,43000వేలను 14వేలమంది రైతులకు నష్టపరిహారం విడుదల చేసిందని తెలిపారు. ఉగాదిపండుగ మరుసటి రోజు నుంచే రైతు వేదికల వద్ద చెక్కులను అందజేస్తామన్నారు. వ్యవసాయ శాఖ నుంచి 1874 హెక్టార్‌ల విస్తీర్ణంలో వివిధ పంటలను కోల్పోయిన 3719 మంది రైతులకు రూ.1.56కోట్ల పైచిలుకు, ఉద్యానవన శాఖ నుంచి 5265.81 హెక్టార్‌లు మిర్చి, అరటి, ఇతర పంటలపై 12417 మంది రైతులకు రూ.7కోట్ల10లక్షల 88వేల విలువజేయనున్న చెక్కులను అందజేస్తామన్నారు. నష్టపరిహారంతో పాటు భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు రూ.65 కోట్ల నిధులు మంజూరు ఇప్పించినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.

15 రోజుల్లోపు పరిహారం చెక్కుల పంపిణీ : కలెక్టర్ ప్రావీణ్య

2022లో వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 42 ప్రకారం విడుదల చేసిన నష్టపరిహారం చెక్కులను 15 రోజుల్లోపు అందరు రైతులకు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావిణ్య అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారుల బృందం సమగ్ర సర్వే చేసి అంచనా నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఏడీఏ అవినాష్ వర్మ, ఉద్యానవన డివిజన్ అధికారి జ్యోతి, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్‌లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ స్టడీ టూర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు స్టడీ టూర్ (అంతర్రాష్ట్ర మార్కెట్ సందర్శన) లో భాగంగా మంగళవారం నిజామాబాద్ మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో రెగ్యులేషన్ పద్ధతులు, ఈనామ్ అమలు తీరును పరిశీలించారు. మార్కెట్ కార్యదర్శిని కలిసి మార్కెట్ లో కొనుగోళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు మార్కెట్ కు తీసుకువచ్చే పసుపు, సోయా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అన్నీ కూడా పూర్తిగా ఈ నామ్ ద్వారా క్రయవిక్రయాలు జరగడాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు గోలి రాజయ్య, పసునూరి సారంగపాణి, తుమ్మ రవీందర్ రెడ్డి, వట్టాపురం ఏకాంతం గౌడ్, పల్లెపాటి శాంతిరథన్ రావు, పిన్నింటి వెంకట్రావు, ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి రాహుల్, గ్రేడ్ 2 కార్యదర్శి తోట చందర్ రావు పాల్గొన్నారు.

టేకులకుంటతండా సర్పంచ్ విజయకు డాక్టరేట్

సర్పంచ్‌గా సేవలందిస్తూనే పరిశోధనలో రాణింపు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ఆమె ఓవైపు సర్పంచిగా గ్రామానికి సేవలు అందిస్తూనే మరోవైపు పరిశోధనలు రాణిస్తూ డాక్టరేట్ కషి చేశారు. మండలంలోని టేకులకుంట తండా గ్రామ సర్పంచ్ మాలోత్ విజయ ప్రతాప్‌సింగ్ గ్రామ సర్పంచిగా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో సోషియాలజి విభాగంలో పరిశోధనలు కొనసాగిస్తూ కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఫలితాల్లో ఆమె డాక్టరేట్ పట్టా పొందారు. సోషియాలజీ విభాగంలో డాక్టర్ స్వర్ణలత పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందినట్లు తెలిపారు.డాక్టరేట్ పొందిన సర్పంచ్ విజయను గ్రామస్తులు అభినందించారు.

సెర్ప్ ఉద్యోగుల ఆపద్బాంధవుడు మంత్రి ఎర్రబెల్లి




నవతెలంగాణ-వర్ధన్నపేట

సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలు అమలు చేయడం కోసం జీవో 11 విడుదలకు కృషి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సెర్ప్ ఉద్యోగుల పాలిట ఆపద్బాంధవుడిగా నిలిచారని ఉద్యోగ సంఘాల నాయకులు గడ్డి అశోక్, గుండేటి కుమారస్వామి అన్నారు. మంగళవారం సెర్ప్ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అశోక్, గుండేటి కుమారస్వామి మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఎన్నోవ్యయ ప్రయాసలకు ఓర్చుకొని పేదల ఆర్థిక సామాజిక అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదలకు అందించుటలో విశేష కషి చేశామని అన్నారు. సెర్ప్ ఉద్యోగుల సేవలను గత పాలకప్రభుత్వాలు విస్మరించినప్పటికీ తెలంగాణ గాంధీ, బంగారు తెలంగాణ నిర్మాత ఉద్యోగుల పాలిట దేవుడుగా మా సేవలను గుర్తించి పే స్కేల్ ఇచ్చిన సీఎం కేసీఆర్ జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు వేరువేరుగా ఎమ్మెల్యేలు అరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది, పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డిలను కలిసి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. గీసుగొండ, ఆత్మకూరు, సంగెం, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నెక్కొండ, ఉద్యోగ సంఘాల నాయకులు గడ్డి అశోక్, వీర్ల వేణు, గోలి కొమరయ్య, తాడూరి రమేష్, లవ కుమార్, రాజయ్య, సురేష్,నునావత్ స్వామి, బత్తుల అనిల్ కుమార్, శ్రీనివాస్, సునీత, ఈశ్వర్, కందిక సుధాకర్, మహేందర్, కటయ్య, కక్కెర్ల సుజాత, శ్రీలత, పద్మ,కొల శోభ,వర్కాల శాంసన్‌లు పాల్గొన్నారు.







పరీక్షా కేంద్రంలో పురిటి నొప్పులు

పీహెచ్‌సీలో సుఖప్రసవం - మగ బిడ్డకు జన్మ

నవతెలంగాణ-తొర్రూరు



20 సంవత్సరముల వివాహిత యువతి తొర్రూరు ఇంటర్ పరీక్షా కేంద్రంలో అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అత్యవసర సమయంలో తొర్రూరులోని అమ్మ హాస్పిటల్ డాక్టర్ మిథాలీ రాజ్ గైనకాలజిస్ట్ సహకారంతో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నందన స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించారు. హెడ్ నర్సు, స్టాఫ్ నర్సు గౌతమి, సబిత స్థానిక సిబ్బంది సహకారంతో సాధారణ ప్రసవం చేశారు. 2.6 కేజీలతో పూర్తి ఆరోగ్యంతో బాబుజన్మించాడు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నేటి నుంచి 30వ తేదీ వరకు కళ్యాణ, పట్టాభిషేక మహోత్సవం జరగనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సేవాసమితి సభ్యులు కోరారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల ఇంచార్జి పోలేపల్లి రంజిత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వెన్నం మాధవ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జెడ్పీ చైర్ పర్సన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం



బీఆర్ఎస్ చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కమ్మవారి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల (ఆత్మీయ సమ్మేళనం) విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియపరచి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ శ్రీమతి ధనసరి కోటమ్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగుల ఐలయ్య, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ రేఖ ఉప్పలయ్య, మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-జఫర్‌గఢ్



అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన, మొక్కజొన్న, మిరప, జొన్న రైతులకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కూనూరు, ఉప్పుగల్లు, తిమ్మంపేట, రేగడి తండా, టిబి తండ గ్రామాలలో ఈదురు గాలులతో నష్టపోయిన పంటలను తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మండల పరిధిలో సుమారు ఐదువేల ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న, మిరప తోట, అకాల వర్షంతో రైతులు పంటలు నష్టపోయారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంకో నెల రోజుల్లో పంట చేతికొచ్చే దశలో అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. ఈదురు గాలులు రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాయని. మంత్రులు, ఎమ్మెల్యేలు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడం వరకే సరిపోతుందన్నారు. గత సంవత్సరం అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలకు ఇంతవరకు పరిహారం చెల్లించలేదన్నారు. గతంలో నష్టపోయిన రైతులకు, ఇప్పటి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతు సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, బుల్లె దూడయ్య, యాదగిరి, యాట సారయ్య, బానోతు జాను, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది మా ప్రభుత్వమే : కాంగ్రెస్ నేతల ధీమా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతోందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగజి, నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి,నాయకులు ఉడుత రవి యాదవ్‌లు మాట్లాడుతూ కేసిఆర్ హామీలు నీటి రాతలేనని అన్నారు. గడపగడపను తడుతూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకుంటూ భవిష్యత్తులో రాబోయేది తమ ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, నాయకులు రంగు రవి, మాజిద్, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జాయ మల్లేశం, మహేశ్వరం శ్రీనివాస్, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల పరిశీలన

నవతెలంగాణ-తరిగొప్పుల



గత రెండు రోజుల క్రితం మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షానికి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వరి, మొక్కజొన్న, మిర్చి, టమాటా పంటలు దెబ్బతినడంతో వ్యవసాయ శాఖ అధికారి కన్నయ్య మండల కేంద్రానికి చెందిన రైతు సొంటెంక ఓదేలు దెబ్బతిన్న టమాట పంటను సోమవారం పరిశీలించారు.

ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్‌కు కుక్కల తరలింపు

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌కు ఇప్పటికీ 64 కుక్కలను తరలించామని, అందులో 64 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రతిరోజు వార్డుల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కేర్ సెంటర్‌లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని, వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. రోజు ఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు. యానిమల్ బర్త్ కేర్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత వాటిని రెండు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలేస్తామన్నారు. కుక్కలు కరిచిన కూడా ఏం కాకుండా వాటికి ఆంటీ రాబిస్ ఇంజెక్షన్లు వేస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందవద్దని అన్నారు.

తునికాకు 50 ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

తునికాకు 50 ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించి తునికాకు పెండింగ్ బోనస్‌లను వెంటనే విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఏఐకేఎంఎస్, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో తునికాకును వేసవికాలం పంటగా భావిస్తూ ప్రతి సంవత్సరం తునికాకు సేకరణ చేస్తుంటారని కానీ వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కకుండా కాంట్రాక్టర్లు అధిక లాభాలు పొందుతూ సామాన్య ఆదివాసి పేద గిరిజన ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని సంవత్సరాల నుండి తునికాకు బోనస్ డబ్బులను పెండింగ్‌లో పెడుతూ ప్రజలకు అందకుండా చేస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 50 ఆకుల తునికాకు కట్టకు 5 రూపాయలు చెల్లించి పెండింగ్ బోనస్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. తునికాకు సేకరణ సమయంలో వన్యప్రాణులు,విష సర్పాల బారిన పడి మరణించిన తునికాకు కూలీలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ,అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు బుర్క బుచ్చి రాములు, యాదగిరి యుగంధర్, చేరాలు, గజ్జి సోమన్న, జక్కుల సమ్మయ్య, మద్దెల వెంకటేశ్వర్లు, జినుకల మహేష్, పిన్నింటి నారాయణరెడ్డి,పిట్టల దేవేందర్, రామచంద్రు, గట్టి సురేందర్ పాల్గొన్నారు.



పోషణ లోపం లేకుండా పకడ్బందీ చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



పిల్లల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఇంటికి ఈ కార్యక్రమాన్ని చేరే విధంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సంబంధిత అధికారులతో, సిబ్బందితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 20 నుండి ఏప్రిల్ 3 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యాలను కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకోసం సామలు, కొర్రలు, అరికెలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలు, అండు కొర్రలు, ఊదలు తదితర మిల్లెట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయని, అటువంటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందన్నారు. పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాల్లో ఎక్కువ శాతం విటమిన్స్ బి12, బి17, బి6, పీచు పదార్థాలు కలిగి ఉంటాయని, పోషక పక్వాడపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 23న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మిల్లెట్స్, పోషణ పక్వాడ పై వ్యాస రచన పోటీలు, 25 నుండి 28 వరకు టి-3 ఎనిమియా (రక్తహీనత) పై స్త్రీలకు, చిన్న పిల్లలకు అవగాహన క్యాంపుల ఏర్పాటు, 29న కళాశాలల్లో వర్క్ షాపులు, సెమినార్లు ఏర్పాటు చేస్తామని, 31న ఆరోగ్యంపై అవగాహన కోసం యోగా కార్యక్రమాలు, ఏప్రిల్ 1న డిజిటల్ పోషణ్ పంచాయతీ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, మిల్లెట్స్‌పై స్వయం సహాయక సంఘాలత వర్క్ షాప్ ప్రమోషన్, ఏప్రిల్ 3న మిల్లెట్స్ కుకింగ్ కాంపిటీషన్ (భర్తలతో) ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో అతి తీవ్ర పోషణ లోపం, లోప పోషణ కలిగిన పిల్లలను గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి చికిత్స చేయించాలని సూపర్‌వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎం,ఆశావర్కర్లను ఆదేశించారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్లు సందర్శించాలని, ఆ క్రమంలో కేంద్రంలో నిర్వహించే ప్రతి రిజిస్టర్‌లో సంతకం చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం ఇంటింట పోషణ సంబరాలు అనే కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మహేందర్, విద్యా శాఖ అధికారి రాము, పౌర సరఫరాల శాఖ అధికారి రోజారాణి, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్లు రాజశేఖర్, సోమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టానికి రైతులకు ప్రభుత్వంచే పరిహారం అందజేస్తాం

జిల్లా కలెక్టర్ కె. శశాంక

నవతెలంగాణ - తొర్రూర్ రూరల్

జిల్లాలోని వివిధ గ్రామాలలో అకాల వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులతో పరిశీలించిన అనంతరం రైతులకు ప్రభుత్వ నష్టపరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం కలెక్టర్ జిల్లాలోని తొర్రూరు మండలంలో విస్తృతంగా జిల్లా అధికారులతో పర్యటించి పంట నష్టం జరిగిన రైతులకు భరోసా కల్పిస్తూ తగు సూచన, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతుల పంటచేళ్లను స్వయంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో పరిశీలించి, పంట నష్టం జరిగిన రైతులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రభుత్వంకు నష్టపరిహారానికై సర్వే చేయించి పరిహారమందేటట్లుగా ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. అకాల వడగండ్ల వర్షాల కారణంగా మామిడి తోట, మిర్చి, మొక్కజొన్న, వరి, పెసర, జొన్న తదితర నష్టపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో నష్టపోయిన పంటలను అంచనా వేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, అకాల వర్షాలకు పంటలు కోల్పోయిన రైతులను ఆదుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.



హరిపిరాల దుబ్బ తండ గ్రామ శివారు భీముని తండాలో పంటచేళ్లను సందర్శించి పంట నష్టాన్ని గుర్తించి రైతులకు సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వం నుండి పరిహారం అందిస్తామని మనోధైర్యాన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో డి ఏ ఓ చత్రునాయక్, డిహెచ్ఎస్ ఓ.సూర్యనారాయణ, ఆర్డీవో ఎల్.రమేష్, తహసిల్దార్లు వివేక్, శివాని, నాగేంద్రబాబు, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి, కుమార్, హార్టికల్చర్ రాకేష్, మండల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జనచైతన్య యాత్రల పోస్టర్ ఆవిష్కరణ





నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తున్న సీపీఎం జనచైతన్య యాత్రల పోస్టర్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్‌లు మాట్లాడుతూ 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు 'జనచైతన్య యాత్ర' పేరుతో బస్సుయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో మార్చ్ 27న బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రామావత్ మీట్యానాయక్, రామచొక్కం, బోడ రాములు, దండెబోయిన బాలరాజు, దండెబోయిన సికిందర్, కూరాకుల శ్రీనివాస్, టి. ఆనందం, ఉరుసుల కుమార్, ఐలయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

మార్చి 27న జరిగే బహిరంగ సభను జయప్రదం...

లింగాలఘనపురం : బిజెపి-ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు జనచైతన్య యాత్రలను చేపట్టిందని, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు 'జనచైతన్యయాత్ర' పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తున్నదని ఈ యాత్ర సందర్భంగా లింగాల గణపురం చౌరస్తాలో 2023 మార్చ్ 27న నిర్వహించే బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డు కర్నాకర్ అధ్యక్షతన బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జనచైతన్య యాత్రల కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం బొట్ల శేఖర్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుగున్నదని పేర్కొన్నారు. బీజేపీ, దానివెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మతచిచ్చు, ఈ దేశాన్ని మధ్యయుగాల నాటి పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసే దాని ప్రయత్నాలను ప్రజల ముందుంచుతామన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో ప్రత్యేకించి ఈ యాత్రను పెద్దఎత్తున జరపాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లాలో ప్రజాఉద్యమ అభిలాషులు, అభ్యుదయ వాదులు, సామాజిక శక్తుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.వారందరూ ఈ యాత్రను బలపరుస్తున్న వాతావరణంతో పాటు, వారిమద్దతు కూడా లభిస్తున్నదన్నారు. మార్చి 27న జనగామ చౌరస్తా వద్ద సాయంత్రం 5-30 గంటలకు బహిరంగ సభ ఉంటుందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తుటి దేవదానం, గోసంగి శంకరయ్య, రాపోలు సమ్మయ్యమబ్బు ఉప్పలయ్య చెన్నూరు ఉప్పలయ్య, గండి అంజయ్య, చింత ఎల్లయ్యషాపురం గోపయ్య, పాలమకుల భిక్షపతి, దుర్గి బాబు తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపోయిన రైతుల సర్వే

నవతెలంగాణ-కొత్తగూడ

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటల వివరాలను ప్రాథమిక అంచనా వేసినట్లు మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న 500 ఎకరాలు, పెసర 70 ఎకరాలు, పొద్దు తిరుగుడు 20 ఎకరాలు, జొన్న 5 ఎకరాలు మొత్తం 595 ఎకరాలు నష్టం వాటిలినట్లు అంచనా వేసినట్లు తెలిపారు.సంబంధించిన గ్రామాలకు ఏఈఓ, వీఆర్ఏలను టీములుగా ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేయించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో నాయబ్ తహసిల్దార్ నరసయ్య, ఏఈఓలు, వీఆర్ఏలు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఉగాది కవిత

నవతెలంగాణ-బచ్చన్నపేట



బ్రహ్మ సృష్టికి శ్రీకారంపుట్టిన యుగాదే ఉగాది పర్వశీ.
విశ్వ గ్రహగతుల ప్రభావమే రుతుకాల నిర్ణయ గమనం..
విశ్వ ఖగోళ పరిశీలనమే తెలుగు ఉగాది వత్సరం..
ఆరోగ్యమే మన ఉగాదికి షడ్రుచుల ఆహార నిర్ణయం.
చైత్ర శుద్ధ పాడ్యమినాడే వసంత ఉగాది ప్రారంభం..
రావమ్మ శోభ కత్' ప్రజల సల్లగా జూడ ఈవత్సరం..
కోకిల స్వరం సా శి గ మ లా లహరిలా సాగటే మాకనందం..
ఓ ప్లవ కరోనా నంతం చేసి మా కొసగు సుఖ జీవనం..
శోభకత్ అవినీతి అక్రమాలనంతం చేసి మా కోసగు సుఖ జీవనం..
వేద శాస్త్ర సంస్కృతి ఆచార నిర్ణయమే ఉగాది వసంతం..
వత్సర వర్షపాత అదష్ట భవితను దేలుపు పంచాంగ శ్రవణం..
పవన అలలన్నీ ఆమని కుసుమాల
పరిమళాలను పంచు..
పల్లవింపజేజే ఆమనిఉగాది మన మదిలో ఆహ్లాదం నింపు..

ఉప్పలోజు బ్రహ్మాచారి, కవి
9848917680

రైతులందరూ పంటల వివరాలు అందజేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులందరూ పంటల వివరాలను అందజేయాలని ఏ ఈ ఓ వినోద్ అన్నారు. ఎదుళ్లపల్లి క్లస్టర్ పరిధిలోని గోవిందా పూర్, పెగడపల్లి, దుర్గార%శీ%, ఎదుళ్లపల్లి,మంచనపల్లి గ్రామాలలో పర్యటించి వర్షాల వలన నష్టపోయిన పంటల వివరాలను సేకరించారు. నష్టపోయిన ప్రతి రైతు పంటల వివరాలు తెలియజేయాలని కోరారు.

తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎక్సైజ్ ఎస్ఐకి ఫిర్యాదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తాటిచెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లు గీతా పారిశ్రామిక సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని శివునిపల్లి గ్రామ కుంట సమీపంలో అక్రమంగా తాటి, ఈత చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు ఎక్సైజ్ ఎస్ఐకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని గీతాకార్మికుల పొట్ట కొట్టడం హేయమైన చర్య అన్నారు. కుంట సమీపంలో తాటి, ఈత చెట్లను అక్రమంగా నరికి కల్లుగీత కార్మికుల ఉపాధి కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలులేక, గీతా వృత్తిని నమ్ముకొని బతుకుతున్న కార్మికులు చెట్లను కోల్పోయేసరికి ఉపాధి కరువైందని వాపోయారు. గీతా కార్మికులకు సరైన న్యాయం జరిగే వరకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు వంగ యాదగిరి, వేణు, నారాయణ, కుమార్, ప్రభాకర్, తిరుపతి,సురేష్, ఎల్లాగౌడ్, మీరేష్ గౌడ్, రాజు, పల్లె అశోక్, మహేందర్, ప్రభాకర్, రాజ్ కుమార్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-గూడూరు

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గుడూరు మండల కేంద్రంలో మంగళవారం సాయంకాలం ఓ రైస్ మిల్లులో పేకాట ఆడుతున్నారని పక్క సమాచారంతో ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, వేయి రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దిలీప్‌కుమార్ తెలిపారు. లింగాల యాదవరెడ్డి, రూపురెడ్డి రవీందర్, ఎడ్ల రమేష్, ఎండి. జానీ,బోడ బాలాజీల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి పాఠశాలలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్క (యుఎస్ఏ), స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి, పరీక్ష ప్యాడ్ ఉచితంగా పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ సొసైటీ, తెలుగు సమితి ఆఫ్ నేబ్రస్క(యూఎస్ఏ) వారిని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్3నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అందరూ సంసిద్ధంగా ఉండాలని, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహకారం అందించడం తమలక్ష్యం అన్నారు.సొసైటీ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు రాచకొండ చంద్రశేఖర్, తడకమల్ల బ్రహ్మం, సైదులు రెడ్డి, శ్యామ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలో తీగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కలకోట నిశాంత్ కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ నేతలు మంగళవారం పరామర్శించి మృతుడి కుటుంబానికి తీగారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబోయిన గోపాల్,ఉప సర్పంచ్ కలకోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గోరంతల కుమార్ వార్డు సభ్యులు, చల్ల మల్లేష్, సముద్రాల శ్రీనివాస్, గోనె యాదగిరి, అనుముల సంపత్, పెండ్లి శ్రీనివాస్, పెండ్లి మనోహర్, పెండ్లి రాంరెడ్డి, రవి, కుస మల్లయ్య, కలకోట స్వామి, సింగపురం నవీన్, అశోక్, గోరంతల అంజయ్య, సతీష్, రమేష్, సముద్రాల అంజయ్య, మల్లయ్య, నాగేష్, ఎన్నకుస గట్టుమల్లు, గట్టయ్య, బిక్షపతి, సింగిరెడ్డి ఎల్లయ్య, తోటి శ్రీనివాస్, యారా నాగరాజు, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రానికి చెందిన పత్రిక రిపోర్టర్ గాడిపెల్లి శ్రీను తల్లి భద్రమ్మ అనారోగ్యానికి గురి కావడంతో మంగళ వారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ శ్రేణులు ధారాసింగ్, చెన్నయ్య, శ్రీరాములు, సురేష్, ఉప్పలయ్య, అప్పయ్య శ్రీను తదితరులు ఉన్నారు.

మన ఊరు-మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మన ఊరు-మన బడి పథకం కింద జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో ఆయన సంబంధిత అధికారులతో మన ఊరు-మన బడి కార్యక్రమం ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు సూచించిన వివిధ (12) రకాల పనులను చేపట్టం జరిగిందని, జిల్లాలో (176) పాఠశాలకు గాను ఇప్పటికే 17 పాఠశాలలను ప్రారంభిచామని, ఈ నెలలో మరో 7 పాఠశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, 43 పాఠశాలల్లో సివిల్, పెయింటింగ్ పనులు జరుగుతున్నాయని, మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఒ రాము, పంచాయతీ రాజ్, నీటి పారుదల, ఆర్అండ్‌బి, ఈఈలు చంద్రశేఖర్, వినయ్ కుమార్, హుస్సేన్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన రుద్రపు సతీష్ ఇటీవల మృతి చెందగా అతని భార్య, ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి పాఠశాల స్నేహితులందరూ కలిసి మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి రూ. 52,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల బృందం పాల్గొన్నారు.

కొన్నె బీడీ కాలనీ పట్టా భూముల్లో ఇళ్లను నిర్మించాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నె గ్రామంలో బీడీ కాలనీ పేరిట పట్టాదారుల నుండి కొనుగోలు చేసి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని గ్రామ లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గ్రామంలోని 707 సర్వేనెంబర్ లోను 4-00 ఎకరాల భూమిని 1993 సంవత్సరంలోనూ పట్టాదారుల నుండి 60 వేలకు కొనుగోలు చేసి లక్ష రూపాయల ఖర్చుతో అప్పటి ప్రభుత్వం బీడీ కాలనీ పేరిట 96 మందికి గాను 160 గజాల చొప్పున ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. ఇట్టి పట్టాలపై చదును చేసుకొని ఎదురు చూస్తున్నామని, ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేయాలని, బీడీ కాలనీ లబ్ధిదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బీడీ కాలనీ వాసులకు ఇల్లు మంజూరు చేస్తే ముత్తిరెడ్డి కాలనీ పేరుతో ఇల్లు నిర్మించుకుంటామని లబ్ధిదారులు కుందారం అనసూర్య, పసుల పద్మ, పసుల కనకవ్వ, వి.రాజమౌళి ఎం.ఆదిరెడ్డి, పసల ఎల్లమ్మ, పిట్టల శ్యామల, కుర్రాము నరసవ్వ, వి.విజయలక్ష్మి 90 మంది మేరకు లబ్ధిదారులు కోరుతున్నారు.

పోషణ లోపాన్ని పారదోలాలి

నవతెలంగాణ-సుబేదారి

పోషణ లోపాన్ని పారదోలాలని హనుమకొండ డిడబ్ల్యూడివో సబిత అన్నారు. మంగళవారం తమ కార్యాలయంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సిడిపివో మధురిమ అధ్యక్షతన చిరు ధాన్యాలతో పలు రకాల వంటకాలు స్థానిక దంపతులకు పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి ఎమ్.సబిత హాజరై మాట్లాడుతూ పోషణ పక్షోత్సవాల ఉద్దేశిస్తు దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం అంతా చిరు దన్యాల సంవత్సరము జరపాలని,ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే చిరు ధాన్యాలు ఆహారంలో చేర్చాలని కోరారు. పోషణ లోపం పారద్రోలి ఆహారం వ్యాయామం పరిశుభ్రత మహిళలు తప్పక పాటిస్తే ఆరోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వి.రాజ్యలక్ష్మి, డి.రాజ్య లక్ష్మి, కవిత, రమ దేవి, పోషణ అభియాన్ డిసి సుమలత, బిసి ప్రీతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
హనుమకొండ, వరంగల్
బుధవారం 22 మార్చి 2023







బాధిత రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-వేలేరు

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంఛార్జి పడమటి జగన్మోహన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం మండలంలోని షోడాషపల్లి, పీచర, మద్దెలగూడెంలో బీజేపీ కిసాన్‌మోర్చా నాయకులు పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు, పుల్యాల రవీందర్ రెడ్డి, గండు సారయ్య, మీరాల అశోక్, మాలోతు రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినయ్‌కి ఘన నివాళి



నవతెలంగాణ-పరకాల

వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొమ్మ వినయ్ కుమార్ మృతి చెందగా మంగళవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వినయ్ ఇంటికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందనిభరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ అనిత రామకష్ణ ,వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సారంగపాణి, కౌన్సిలర్లు, పసుల రమేష్ పాల్గొన్నారు.

ఏకశిలా డిజి స్కూల్లో ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యార్థులు కొత్త యుగానికి నాంది పలుకుతూ క్రమశిక్షణతోకూడిన విద్యను అభ్యసిస్తూ మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఏకశిలా డీజీ పాఠశాల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి అన్నారు. వరంగల్ నగరం శివనగర్‌లోని ఏకశిల డిజిస్కూల్లో మంగళవారం ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుభకత నామ సంవత్సర ఉగాది వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రధారణలు చేసుకొని, ఉగాది సాంప్రదాయం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల గురించి తెలిపే నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ప్రత్యేకతను నాటిక ద్వారా అందరికీ అర్థం అయ్యేలా ప్రదర్శన ఇచ్చిన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగాది అనేది తెలుగు పండగలలో ప్రత్యేకమైనదని చెట్లు ఆకులు రాల్చి కొత్తగా చిగురు తొడుగుతు ప్రారంభించినట్లుగానే ఉగాది పర్వదినంతో తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుందన్నారు. నూతన సంవత్సరం ప్రారంభంతో విద్యార్థులు నూతన ఉత్సాహంతో చదువుల్లో ప్రతిభను మరింత ఎక్కువగా కనబరిచాలని, తల్లిదండ్రులు పెద్దలు గురువులు చెప్పిన మంచి విషయాలను ఆలకించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లవకుమార్, ఏకశిలా డీజే స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

దళితులను నమ్మించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దళితులను నమ్మించి మోసం చేసిన కేసీఆర్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని దళిత బహుజనల రాజ్యాధికారం కోసం పోరాటం జిల్లా నాయకులు ఇమ్మడి బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం ఆధ్వర్యంలో హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఇమ్మడి బాబు మాట్లాడుతూ అధికారం పొందేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీలను మరిచి స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ఆయన ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు కేసిఆర్ కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

నష్టపోయిన రైతుల పరిహారానికి కృషి



నవతెలంగాణ-పర్వతగిరి

గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో పంటలు బాగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా కృషి చేస్తాను అని మండల వ్యవసాయ అధికారి తిరునగరి ప్రశాంత్ కుమార్ తెలిపారు. మండలంలోని బూరుగుమల్ల గ్రామంలో అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్నతదితర పంటలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా గ్రామాలలో ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో పంట నష్టపోవడంతో ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా కషి చేస్తామన్నారు. అనంతరం గ్రామ రైతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ ఏతఓ స్రవంతి బూరుమళ్ళ గ్రామ సర్పంచ్ ఇందిర జితేందర్ రెడ్డి, సర్పంచ్ ఈర్యా నాయక్, జిల్లా రైతుబంధు సభ్యులు బొబ్బాల జనార్దన్ రెడ్డి, గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్ ఎల్లగౌడ్, మండల సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బొట్ల భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీ ఆర్ ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు భర్త, మలిదశ ఉద్యమం ధూంధాంలో గాయక కళాకారుడు బరిగెల వెంకటేశ్వర్లును ఆయన స్వగృహంలో మంగళవారం మాజీ జడ్పీటిసి లునావత్ పంతులు నాయక్ పరామర్శించారు.ఆయనతో పాటు జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్ ఉన్నారు.

విజ్ఞాన భారతిలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ లోని విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి తెలుగుదనాన్ని ఉట్టిపడేలా చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉగాది పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి సేవించి ఒకరికొకరు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నవీ న్, సుమలత, రజిత, శిరీష, సరిత, మౌనిక, రాజేశ్వరి, రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదివే విద్యార్థులకు హుజురాబాద్ చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పరీక్ష ప్యాడ్‌లను ఆయా పాఠశాల హెచ్ ఎంల చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ విద్యార్థులకు అందజేశారు. మండలంలోని నడికూడ, కౌకొండ, రాయపర్తి, చర్లపల్లి, వరికోలు, నార్లాపూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో సుమారు 70 మంది విద్యా ర్థులకు పరీక్షప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయపర్తి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి జీపిఎ తీసుకురావాలని పాఠశాలకు తల్లిదండ్రు లకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్ర మంలో హెచ్‌ఎంలు పట్టాభి, సాంబయ్య, ప్రకాష్ రావు, ప్రసాద్, చంద్రమౌళి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24న పర్వతగిరి తై బజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో ఈ నెల 24 న పర్వతగిరి లో ప్రతీ సోమవారం జరిగే తై బజార్ వేలం పాట 2023-24 సంవత్సరానికిగాను నిర్వహించనున్నట్లు సర్పంచ్ చింతపట్ల మాలతి,పంచాయతీ కార్యదర్శి రఘు లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాల కొరకు సెల్ నెం 8978774351 కు సంప్రదించాలని కోరారు.

నడికూడలో ఎల్లమ్మతల్లి బోనాల పండుగ

నవతెలంగాణ-నడికూడ

గౌడ కులస్తుల ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం నడికూడ మండల కేంద్రంలో గౌడ కులస్తులు డప్పు సప్పులతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది ముందు గౌడ కులస్తులందరూ కులదేవత ఎల్లమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. తమ వత్తిని నమ్ముకున్న గౌడ కులస్తులు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ఎటువంటి అపాయం జరగకుండా ఉండాలని ఉద్దేశంతో ప్రతి ఆడబిడ్డ తలపై బోనం ఎత్తుకొని తల్లిని పూజించడం జరుగుతుందని కుల పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారగాని రమేష్, నారగాని ఐలయ్య, నారగాని కుమారస్వామి, బొమ్మ చంద్రమౌళి, బొమ్మ అశోక్, గోడిశాల రంజిత్ కుమార్, నారగని లక్ష్మీనారాయణ, గోడిశాల రవి, బొమ్మ శీను, బొమ్మ చందర్, బొమ్మ శీను ,గుర్రపు సమ్మయ్య, గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేసి నివేదించాలి : మంత్రి ఎర్రబెల్లి





నవతెలంగాణ-నర్సంపేట

దెబ్బతిన్న ప్రతి పంటను సమగ్ర సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం దుగ్గొండి మండలంలోని ఆటవీ రంగాపురం గ్రామ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను సందర్శించారు. మిర్చి, అరటి, మొక్కజొన్న పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులు మంత్రి ఎదుట బోరున విలపించారు.లక్షలాదిగా పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే దశలో వడగండ్ల వానలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు కోల్పోయి రైతులు తీరని నష్టాన్ని ఎదుర్కొన్నారని ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో అధికార యంత్రాంగం ప్రాథమిక నష్టం అంచనాలు రూపొందించిందన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు ఒకలక్ష ఎకరాల పైచిలుకు ఎకరాలలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారని చెప్పారు. రైతుల బాధలను తెల్సుకొని భరోసనివ్వడానికి రెండు మూడ్రోజుల్లో నర్సంపేటకు సీఎం కేసీఆర్ పంటల పరిశీలన పర్యటనకు వస్తున్నారని తెలిపారు. ఈ లోపు సమగ్ర నష్టం అంచనాకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సీపీ రంగనాథ్, డీసీపీ కర్ణాకర్, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, ఉద్యానవన అధికారి శ్రీనివాస్‌రావు, జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేగవంతంగా సమగ్ర సర్వే చేసి నివేదించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టం అంచనాలను వేగవంతంగా రూపొందించి నివేదంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని గురిజాల గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను సందర్శించారు. పంట కంకిదశలో ఉండి మరో 10 రోజుల్లో పు చేతికందే దశలో నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి నష్టం అంచనాలను రూపొందిస్తామని తద్వారా ఆదుకుంటామని రైతులకు భరోసనిచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వీ.రాంమూర్తి, సర్పంచ్ గోడిశాల మమత సదానందం, ఏవో కృష్ణ కుమార్, ఏఈవో ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇచ్చే వరకు పోరాటం

పంటల పరిశీలనకే పరిమితమైన ఎమ్మెల్యే చల్లా

ఎమ్మెల్యే, ఎంపీలను అడ్డుకుంటామని హెచ్చరిక

కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనుగాల



నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)

అకాల వడగళ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలనిలేకుంటే ప్రభుత్వ మెడలు వంచైన నష్టపరిహారం ఇచ్చేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు.దీక్ష శిబిరంలో ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతేడాదే అకాల వర్షాలకు నియోజకవర్గంలో నష్టపోయిన పంటలను పరిశీలించిన మంత్రులు,ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోలేదని మండిపడ్డారు.మొన్నటి అకాల వర్షాలకు రైతుల పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంటలు పరిశీలించడం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం ఉండదని ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రతీగ్రామంలో బీఆర్ఎస్ మంత్రులను,ఎమ్మెల్యేలను, గ్రామాలలో తిరగకుండా అడ్డుకొని రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఏటా రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 'వరంగల్ రైతు డిక్లరేషన్' అమలు చేసి రైతుల పంటలకు మద్దతు ధర, సబ్సిడీలు కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నిరసన దీక్షలో గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య,జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్,యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, ప్రభాకర్, చేరకుపెల్లిసాంబరెడ్డి, ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్,శాయంపేట ఎంపీటీసీ భిక్షపతి, వంచనగిరి ఎంపీటీసీ సారంగం, కొమ్మాల ఎంపీటీసీ మనీ గోపాల్ స్వామి, రాంరెడ్డి, గొర్రె రాజు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండీ రహమాన్,వజ్ర రాజు, పీసర రాజు, చేవుళ సారయ్య,వెంకటేష్ భధురునాయక్,కేపీ రాజు, బాబురావు,శ్రీనువాస్,ధసారపు సారన్నా, ప్రవీణ్ రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

రాజ్‌భవన్ యువ ఉగాది వేడుకల్లో పింగిలి విద్యార్థులు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హైదరాబాద్ రాజభవన్ లో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన యువ ఉగాది వేడుకల్లో హనుమకొండ రెడ్ క్రాస్ తరుపున పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) నుండి చందా ప్రణీత, దాసు శ్రేయ పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ , రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్ మాట్లాడుతూ యువతకు సపోర్ట్ గా రాజభవన్ ఎప్పుడు ఉంటుందని అన్నారు. విద్యార్థులు యువఉగాది వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. మంగళవారం వడ్డేపల్లి లోని పింగిలి కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ హైదరాబాదు రాజ్ భవన్ లో సోమవారం జరిగిన యువ ఉగాది వేడుకల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి ఇద్దరూ పింగిలి కళాశాల విద్యార్థులు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇద్దరు విద్యార్థులు గతంలో ఢిల్లీలో జరిగిన యూత్ పార్లమెంటులో పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

ఈ ఉత్కృష్ట అవకాశం రావడం కళాశాలకు గర్వకారణం అన్నారు. ఈ అవకాశాలు కల్పించిన తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్), రాష్ట్రపాలకవర్గ సభ్యులు ఈవి. శ్రీనివాసరావు, . రమేష్ హనుమకొండ రెడ్‌క్రాస్ పాలకవర్గానికి , నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారికి కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్ భవన్‌లో యువ ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రణీత, శ్రీయను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, డాక్టర్ రామ కృష్ణారెడ్డి, డాక్టర్ రేణుక, డాక్టర్ పార్వతి, శిరీష తదితరులు అభినందించినారు.

నగర ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలి : డిప్యూటీ కమిషనర్ జోన



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి గ్రేటర్ మున్సిపల్ అభివద్ధికి సహకరించాలని కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జోన విజ్ఞప్తి చేశారు. మంగళవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ 2022 -23 సంవత్సరానికి గాను గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 88 కోట్ల ఆస్తి పన్నునువసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించు కుందని దానికి గాను ఇప్పటివరకు 61.50 కోట్ల రూపాయలు అంటే 70 శాతం వసూళ్ల చేశామని తెలిపారు. ఇంకా 26.50 కోట్లు ఈనెల చివరి వరకు వసూలు చేయాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఒక్కరోజే హనుమకొండ నయీమ్ నగర్ లోని చైతన్య డిగ్రీకాలేజ్ రూ.17.58 లక్షలు చెక్కును అందించారని ఇలాగే మిగతా సంస్థలు తమ ఆస్తి పన్ను బకాయిలను ఈనెల 31 వరకు చెల్లించాలని కోరారు. అలాగే నగరంలోని పౌరులందరూ బకాయి పడ్డ ఆస్తి పన్నును స్వచ్ఛందంగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తమ సిబ్బంది కాజీపేట ఈఈ సంజయ్, ఆర్.ఓ శ్రీనివాస్, టి పి ఎస్ వెంకటరమణ, బీసీ జయంత్ సిబ్బందిని అభినందించారు.

జోగు వెంకన్నను కఠినంగా శిక్షించి కారోబార్‌కు న్యాయం చేయాలి

ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-హసన్‌పర్తి

కారోబార్ పుష్పలతకు న్యాయం చేయాలని జోగు వెంకన్నను కఠినంగా శిక్షించాలని కోరుతూ హసన్‌పర్తి మండల కార్యాలయం ముందు మంగళవారం నాలగవ తరగతి ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతల్ల సదానందం హాజరై మాట్లాడారు. ఈ నెల 20న నల్లగొండ జిల్లా చండూర్ మండలం కస్తాల గ్రామపంచాయతీ కార్యాలయంలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మరబోయిన పుష్పలతని అదే గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులు జోగు వెంకన్న మానసికంగా వేదించడం వలన సోమవారం పుష్పాలత ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారన్నారు. పుష్పలతకి పూర్తి న్యాయం చేయాలని వార్డ్ సభ్యులు జోగు వెంకన్నను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పుష్పాలతకు న్యాయం జరుగకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా, రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరికలు జారీచేస్తున్నామన్నారు.

అనంతరం హసన్‌పర్తి మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ సునీల్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో హసన్‌పర్తి మండల అధ్యక్షులు బండి రమేష్, ఉపాధ్యక్షులు కుక్కముడి నరేష్, నాయకులు మేకల పుల్లయ్య, కొయ్యడ సరోజన, మేకల రేణుక, ఇల్లందుల సదానందం, రాజయ్య గొర్రె అయిలయ్య, గిన్నారపు సురేష్, రావుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రజక అభివృద్ధి సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నిర్మల

నవతెలంగాణ-కాశిబుగ్గ

రజక అభివద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా దేశాయిపేట ప్రాంతానికి చెందిన పాలడుగుల నిర్మల ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల సుదర్శన్ నిర్మలకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా నిర్మల వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. తన సేవలను గుర్తించి పదవి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం పాలడుగుల నిర్మల మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ అప్పగించిన రజక అభివద్ధి సంస్థ రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. రజకలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంస్థ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్, జిల్లా అధ్యక్షుడు కత్తెరపల్లి వేణు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ బట్టీ ధ్వంసం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని టూక్యా తండాలో మంగళవారం పర్వతగిరి పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 21 లీటర్ల గుడుంబా/సారాయి పట్టుకొని గుడుంబా తయారీ ఉపయోగించే బెల్లం పానకం సుమారు 20 లీటర్లను ధ్వంసం చేశారు. టుక్యా తండా లో మాలోత్ వీరన్న అనే వ్యక్తి ఇంటి వద్ద నాటు సారాయి బట్టి పెట్టి తయారీ చేస్తున్నాడని సమాచారం మేరకు అతని ఇంటి వద్ద సోదా చేయగా సుమారు 6 లీటర్ల నాటు సారాయి/గుడుంబా సుమారు 20 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేసి అతని ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై డి దేవేందర్ తెలిపారు.అలాగే నెక్కొండ మండలం లోని పర్వతగిరి శివారు లోని మెహబూబ్ నాయక్ తండా కు చెందిన భూక్యా శ్రీను అను వ్యక్తి తన ఎక్సెల్ బండి పై 15 లీటర్ల నాటు సారాయి/ గుడుంబా రవాణా చేస్తున్న క్రమం లో అతని గుడుంబాను,ద్విచక్ర వాహనం తో పాటు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుండి పంటలను కాపాడాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని రంగనాయకుల బోటి వెనుక ప్రాంతంలో పండించిన మొక్కజొన్న పంట చేలల్లోకి కోతులు చొరబడి పంటను నాశనం చేస్తూ, బీభత్సం సష్టిస్తున్నాయని రైతులు బెరుగు సతీష్, రాజు, గోపి, సాగర్, జుంగ రాజయ్య చందు, మోట్ల బాలకష్ణలు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమకున్న వ్యవసాయ భూములతో పాటు, మరికొన్ని ఎకరాలను కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంటలు ఏపుగా ఎదిగి కంకులు వేస్తున్నాయని, మరో 25 రోజుల్లో పంట చేతికి వస్తుందని తెలిపారు. పంటచేలల్లోకి కోతులు మందలు మందలుగా చొరబడి కంకులను విరిచి వేస్తున్నాయని, పంట నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో ఎకరానికి 30 వేలకు పైగా పంట సాగు పెట్టుబడి అయిందని, కోతుల బెడదతో పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులందరం కలిసి కోతులను గ్రామాల్లోకి తరిమికొడుతున్నట్లు తెలిపారు. కోతుల బెడదతో పాటు రాత్రి వేళల్లో అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని, రాత్రి వేళల్లో పంటలకు కాపలాకాస్తు మైకులు ద్వారా ధ్వని వచ్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల, అడవి పందుల బెడద నుండి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు బదిలీ

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వులను జారీ చేశారు. అర్బన్ మహిళ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న డి.హరితను వెలేరు పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం వేలేరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న నవీన్ కుమార్‌ను మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

చేదుగా మారిన ఉగాది షడ్రుచులు

తెగుళ్ల కారణంగా పచ్చడిలో వేయని వేపపువ్వు

నవతెలంగాణ-వరంగల్

ఉగాది తెలుగు సంవత్సరం పర్వదినం పురస్కరించుకొని హిందువులు ప్రత్యే కంగా తెలుగు సంవత్సరాది సందర్భంగా ఉగాది పచ్చడి చేయడంలో విశిష్టత సంతరించుకుంటుంది. ఏడు రుచులకు ఒక్కొక్క ప్రత్యేకత ఉన్నది అందుకనే ఉగాది పండుగ రోజు హిందువులకు ఉగాది పండుగ తొలి సంవత్సరం ప్రారంభం అవుతుంది ఉగాది రోజున హిందువులు ఏడు రుచులతో పచ్చడిని ఒక ప్రత్యేకంగా చేసుకొని తింటారు. మానవుడుగా పుట్టిన ప్రతి మనిషి ఎన్నో కష్టాలు సుఖాలు తో జీవనం కొనసాగిస్తుంటారు. అందువలన పచ్చడిలో ఏడు రుచులతో ఒక్కొక్క రుచికి ఒక్కొక్క అనుభవం ఉంటుంది. తీపి రుచి ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం, వేప పువ్వు చేదుకు బాధ కలిగించే అనుభవాలు, చింత పండు పులుపు నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరుకు, కారం సహనం కోల్పోయినట్లు చేసే పరిస్థితులు ఉంటాయని అందుకే జీవితంలో ప్రతి అనుభవం ఒక రుచిగా భావించి ఉగాది పండుగ రోజు షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడి చేసుకునే విశిష్టమైనదిగా భావించవచ్చు. కానీ ఈ ఏడాది వేప పువ్వుకు తెగులు రావడంతో వేప పువ్వును ఉగాది పచ్చడిలో వేసుకోవద్దని ఒక ప్రచారం జరుగుతున్నది. ఈ ఏడాది వేప పువ్వు లేకుండానే ఉగాది పచ్చడి చేసుకోవాలని కొంతమంది ప్రచారం జరుగుతుంది.

మతి భ్రమించి మాట్లాడుతున్న జంగా రాఘవ రెడ్డి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వంపై తిరుగుబాటుతో పునర్‌వైభవ దిశగా పయణిస్తున్న జిల్లా కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీ కార్యకర్తల్లో వైశమ్యాలను నెలకొల్పుతూ జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పత్రికా ప్రకటనలో విమర్శించారు. పక్కజిల్లాకు అధ్యక్షుడిగా ఉంటూ నా జిలాల్లో పాద యాత్ర చేయడానికి జంగా రాఘవ రెడ్డి ఎవరని ప్రశ్నించారు ? కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గ్రూప్‌లుగా తయారు చేసి కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడన్నారు. ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ సంఘం జంగా రాఘవ రెడ్డికి పక్క జిల్లాలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించ వద్దని ఇది వరకే షోకాజ్ జారీ చేసిందని అయినప్పటికీ తన తీరు మార్చుకోకుండా టీపీసీసీ క్రమశిక్షణ సంఘం షోకాజ్ నోటీసును లెక్క చేయకుండా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నాడన్నారు. హన్మకొండ జిల్లాలో పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న జంగా రాఘవరెడ్డి తీరుతో ప్రతిపక్ష పార్టీకి లాభం చేకూరేలా ఉందని ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ ఆధారాలతో మరోసారి టీపీసీసీ క్రమశిక్షణ సంఘానికి, ఏఐసీసీ నాయకులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

నాసిరకంగా జయగిరి రోడ్డు పనులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని జయగిరి నుంచి హసన్‌పర్తి వరకు చేపట్టిన రోడ్డు పనులు సదరు కాంట్రాక్టర్ నాసిరకంగా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రజాధనంతో చేపట్టిన రహదారి పనులు వాహనదారులకు శాపంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా జయగిరి నుంచి హసన్‌పర్తి వరకు నిర్మించిన రహదారి పనులు డబుల్ స్రంత్‌తో చేపట్టకపోవడం వల్లే వేసిన అనతికాలంలోనే పూర్తిగా ధ్వంసమైనట్లు ఇరు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు కూడా నాసిరకంగా చేయడం వల్ల ఓ వైపు వేస్తుండగానే మరోవైపు రహదారి పెచ్చులూడుతున్నట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు, రహదారి నిర్మాణ పనుల పర్యవేక్షణ చేస్తున్న అధికారులు కాంట్రాక్టర్ చేపడుతున్న నాసిరకం రహదారి పనుల నిర్వాహణను పరిశీలించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించేవిధంగా చూడాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.











వినయ్ కుటుంబ సభ్యులకు ఈటెల పరామర్శ

నవతెలంగాణ-పరకాల

ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొచ్చు వినయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు,హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కుటుంబ సభ్యులను ప్రమర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వినయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన ఏర్పాటు కొరకు కషి చేసిన వారిలో వినయ్ ఒకరిని ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వ సహకారాలు అందించేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, నాయకులు డాక్టర్ సంతోష్ కుమార్ మార్త బిక్షపతి, ఎర్రం రామన్న, ఆర్పి జయంతి లాల్ ,దుబాసి వెంకటస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడ



నవ తెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సూపర్వైజర్ రమాదేవి హాజరయ్యారు. పోషకాహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను విస్తరిస్తూ చిరుధాన్యాలతో ఆహారాన్ని ఎలా తయారు చేయాలో డెమో నిర్వహించారు. కార్యక్రమంలో తల్లులు, కిశోర బాలి కలు, ఆశాలు, ఆయాలు అంగన్వాడి కార్యకర్తలు రేణుక, జ్యోతిలక్ష్మి, వనిత,జ్యోతి, ఆయాలు పాల్గొన్నారు.

ఆశాజనకంగా బల్దియా పన్నుల వసూళ్లు

జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ జోనా



నవతెలంగాణ-హన్మకొండ

2022-23 ఆర్థిక సంవత్సరానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఆస్తి పన్ను వసూళ్లు ఆశాజనకంగా ఉన్నట్లు కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జోన తెలిపారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని సర్కిల్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను టార్గెట్ 88లక్షల కోట్లు ఉందని ఇందులో మంగళవారం వరకు 61. 50 కోట్ల వసుళ్ళతో 70 శాతం పూర్తయిందని తెలిపారు. ఇంకా ఈనెల 31 వరకు 26.50 కొట్ల రూపాయలు వసూళ్ళ చేయాలని తెలిపారు. మంగళవారం హనుమకొండ నయింనగర్‌లోని చైతన్య డిగ్రీ కాలేజ్ వారు 17.58 లక్షలు చెక్కును అధికారులకు అందజేశారు. ఇప్పటివరకు సంతప్తికరంగా వసూలు చేసిన మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. మిగిలిన ఆస్తి పన్ను వసూళ్లను సకాలంలో వసూలు చేయాలని సిబ్బందిని కోరారు. ఈ సమావేశంలో కాజీపేట ఇ ఇ సంజయ్ ఆర్ వో శ్రీనివాస్ టి పి ఎస్ వెంకటరమణ జయంత్ మరియు కలెక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువు ద్వారానే పేదరికాన్ని జయించవచ్చు

నవతెలంగాణ-పర్వతగిరి

చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని జయించగలమని పర్వతగిరి సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్ అన్నారు. స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో కేజీబివి పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.అనంతరం పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కేజీబివి స్పెషల్ ఆఫీసర్ మాధవి మాట్లాడారు. సవాళ్లను అధిగమిస్తూ విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల కష్ణ, జంగిలి యాకయ్య,బోట్ల మధు,స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గారె జయరాజ్, మండల అధ్యక్షులు కాసర్ల రాజు, జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్, భార్గవ్, రమేష్, అనిల్, మరియు కేజీబీవి సీఆర్ టి లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల డిమాండ్లను నెరవేర్చాలి : గుడిమల్ల

నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలోని ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ అన్నారు.ఆటోడ్రైవర్లలో మెజార్టీ సభ్యులు రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు చెందిన వారే అని ఆయన అన్నారు.తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్క్ ముందు చేపట్టిన ఒక్కరోజు నిరసన దీక్ష ను తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గుడిమల్ల రవికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్‌లో చాలామంది చదువుకున్న నిరుద్యోగులుగా కొనసాగుతూ కుటుంబ పోషణకై ఆటో డ్రైవర్లుగా కొనసాగుతున్నారని అలాంటి నిరుపేద కుటుంబాలకు చెందిన వారి డిమాండ్లను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఏడాదికి పదివేల రూపాయల ఆటో బంద్ ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి మొదటి దాపాలోనే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. 1000 కోట్ల నిధులతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లను ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే దాపాల వారిగా ఉద్యమాన్ని ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

కనిపించని హెచ్చరిక బోర్డులు, సేఫ్టీ వాల్స్

నవతెలంగాణ-వేలేరు

ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామం నుండి వేలేరు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నా ఎక్కడా కూడా హెచ్చరిక బోర్డులు, సేఫ్టీవాల్స్ లేవని వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండురోజుల క్రితం వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావిలో బైక్ తో సహ పడ్డారని సర్పంచ్ కు ఈత రావడంతో ప్రాణపాయ స్థితి తప్పిందని అన్నారు. కొత్తగా ఏర్పడిన వేలేరు మండలానికి బీటీ రోడ్డు పోశారు సరే రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావులకు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు పక్కన ఉన్న బావులను గుర్తించి రక్షణ గోడలు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ బావుల వద్ద రోడ్డు వైపు రేయిలింగ్, హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని లేకుంటే ఇదే బావుల వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రశాంత్,సలీంమాలిక్,రాజు, సురేష్, కరుణాకర్, చారి, అనిల్, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి భద్రకాళి దేవస్థానంలో వసంత ఉత్సవాలు

నవతెలంగాణ-మట్టెవాడ

ఉగాది పర్వదినంతో ప్రారంభం అయ్యే వసంతష్టమి ఉత్సవాలు నేటి నుండి భద్రకాళి దేవస్థానంలో అంగరంగ వైభవంగా భద్రకాళి ఆలయం అధికారులు నిర్వహించనున్నారు. వసంతష్టమి ఉత్సవాలకు సంబంధించి అంకురార్పణ మంగళవారం ఆలయ ఈవో శేషు భారతి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించే ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. భద్రకాళి ఆలయాన్ని సందర్శించిన ఐపీఎస్ తరుణ్ జోషి. భద్రకాళి ఆలయాన్ని తరుణ్ జోషి సందర్శించారు వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై హైదరాబాదుకు వెళ్లిన ఆయన భద్రకాళి ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఈవో శేషు భారతి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు చేయించారు అనంతరం ఆలయ మండపంలో మహా ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు పురోహితులు బహుకరించారు.

రెవెన్యూ రికవరీ నోటీసులు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని విద్యుత్ బిల్లులు చెల్లించని 25 మంది వినియోగదారులకు మంగళవారం ఎన్పీడీసీఎల్ ఏఈ రాజ్ కుమార్ రెవెన్యూ రికవరీ నోటీసులను అందజేశారు. విద్యుత్ బిల్లులు పేరుకుపోవడంతో ఫారం - ఏ రెవెన్యూ రికవరీ ఆక్ట్ కింద 25 మందికి నోటీసులను జారీ చేశారు. నోటీసులు తీసుకోవడానికి తిరస్కరించిన వినియోగదారుల ఇండ్ల తలుపులకు నోటీసులను విద్యుత్ సిబ్బంది అతికించారు.

ఈ సందర్భంగా ఏఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు పెరిగిపోయాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద నోటీసులను జారీచేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు స్పందించకపోతే మరొక వారం రోజుల్లో ఫారం - బి జారీ చేస్తామన్నారు. అయినప్పటికీ వినియోగదారులు బిల్లులు చెల్లించకుంటే వారి ఆస్తులను వేలం వేయాల్సి వస్తుందని, వేలంలో వచ్చిన ధనాన్ని బిల్లుల కింద జప్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఆర్ఆర్ నోటీసులు అందుకున్న వినియోగదారులందరూ వెంటనే స్పందించి తమ బిల్లులను చెల్లించాలని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జి. దామోదర్, హెల్పర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఐనవోలు

నర్సింహులగూడెంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిపి మధుమతి కంటిపరీక్షలు చేయించుకుని కళ్ళజోడు అందుకున్న భరాస ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపడుతున్న కంటి వెలుగు పథకాన్ని పార్టీలకు అతీతంగా అందరూ వినియోంచుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు ఐనవోలు మండల ఎంపిపి మార్నేని మధుమ తి రవీందర్ రావు పిలుపునిచ్చారు. ఐనవోలు మండలంలో ని నర్సింహుల గూడెం గ్రామంలో మంగళవారం నిర్వ హించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ప్రభుత్వం అంధిస్తున్న వైద్య పరీక్షలు, నిర్వహించి అనంతరం ఉచితంగా కళ్ళజోళ్లు అందిస్తున్నారు అని పేర్కొన్నారు.మండల ప్రజలు అందరూ ఈ సంక్షేమ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కంటి సమస్యలు ఉన్న ప్రతిఒక్కరూ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భారాస ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్ రెడ్డి, సర్పంచ్ సునీత కుమారస్వామి, ఎంపిటిసి పోలేపల్లి సరితా శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్, మునిగాల సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్యారి బాబు, డాక్టర్ సుభాష్, నాయకులు యాకయ్య, సదానందం, నారాయణ రెడ్డి, రఘోత్తమ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కొత్తగట్టు గ్రామ ప్రజలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ బోళ్ల నరేష్ కోరారు. మంగళవారం గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.గ్రామంలో 16 రోజుల పాటు శిబిరం నిర్వహిస్తారని..దగ్గర చూపుకు వెంటనే అద్దాలు ఇస్తున్నారని, దూరం చూపునకు ఆర్డర్ పెట్టి ఇంటికే కంటి అద్దాలు పంపిస్తారని వివరించారు. కేంద్రంలో ఏమైనా సమస్యలుంటే వెంటనే తనకు తెలియజేయాలని గ్రామప్రజలకు నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, ఎంపీఓ చేతన్ రెడ్డి, కార్యదర్శి కళ్యాణి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డిబిఎం 40 కెనాల్ వద్ద చర్చకు సిద్ధమా..?



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎమ్మెల్యే పెద్ది వాక్యాలు, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు ఉన్నాయని, రోజుకో మాట. పూటకో అబద్దాల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల కార్యకర్తల విస్తతస్థాయి సమావేశానికి హాజరై డిబిఎం 40 కెనాల్ వద్ద చర్చకు సిద్ధమా, అని ఎమ్మెల్యే పెద్దికి సవాల్ విసురుతూ మాట్లాడారు. గ్రామాలలో ఓటమి భయంతో ఎమ్మెల్యే పెద్ది తిరుగుతూ రోజుకో మాట, పూటకో అబద్ధంలు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రెండు కొత్త చొక్కలు కుట్టించుకోని గ్రామాల్లో తిరుగుతున్నాడన్నా మాటలు హాస్యాస్పందంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. సివిల్ సప్లై చైర్మన్ కాకముందు తెల్ల చొక్కా కాదు కదా వేసుకోవడానికి మామూలు చొక్కలు దిక్కులేని నువ్వు, ఎవ్వరి చొక్కలు వేసుకుని రోడ్డు మీద తిరిగే టోడివో అది ఎవరు పెట్టిన బిక్షఅని అత్మస్మర్యంతో నీకు నువ్వే ప్రశ్నించుకోవాలని మండిపడ్డారు. వడగండ్ల వర్షానికి నేల మట్టమైన మొక్కజొన్న, వరి, మిర్చి మామిడి పంటలు దెబ్బతిని రైతన్నలు అల్లాడుతున్నారని ప్రభుత్వం సర్వే నిర్వహించి వెంటనే ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పరపల్లిలో 2, 3 కుటుంబాలకు మాత్రమే బీఆర్ఎస్ కండువా కప్పి 200 కుటుంబాలు పార్టీ మారారని పగడ్బలు పలకడం విడ్డూరంగా ఉందని దమ్ము ధైర్యం ఉంటే పార్టీ మారిన కుటుంబాల పేర్లు బహిర్గతం చేయాలని సవాల్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, కార్యదర్శి మంచాల సదయ్య, కిసాన్ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, అధ్యక్షులు సంపత్ రెడ్డి, విజేందర్ గౌడ, అమిరుద్దీన్, సర్పంచులు సిద్దన రమేష్, తప్పట రమేష్, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ , మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, హంస వీరేంద్రనాథ్ తదితరుల్ను పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమ నుంచే పోటీ చేస్తా : జంగా

ప్రజా వ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్‌లను తరిమికొట్టాలి
దేశాన్ని దోచుకుతింటున్న మోడీ
ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్‌కు అండగా నిలవండి



నవతెలంగాణ-కాజీపేట

ప్రజా వ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 63వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ఆధ్వర్యంలో మంగళవారం హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. మహంకాళమ్మ ఆలయంలో పూజలు చేపట్టిన అనంతరం జంగా రాఘవరెడ్డి యాత్ర ప్రారంభించారు. గల్లీ గల్లీ తిరుగుతూ ఇంటింటికీ వెళ్తూ ప్రజలను పలకరిస్తూ కష్టసుఖాలుతెలుసుకుంటూ రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చుపెడుతోందని,నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజల నడివిరుస్తోందన్నారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా మోసం చేస్తోందని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పడితే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే అన్నారు. అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం దోచుకుతింటుందని,పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మారుతుంది అన్నారు. స్థానిక శాసనసభ్యులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఇలాంటి అభివద్ధి చేయడం లేదని కాజీపేట బస్టాండ్, పార్క్, జూనియర్ కాలేజీ, స్టేడియం ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మాట మరచారన్నారు. రానున్న ఎన్నికల్లో తాము వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని పశ్చిమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో తాము ముందుంటామని ప్రజలతో మమేకమై ఉండే తమను ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుతానని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ కుమార్, సమ్మయ్య, వస్కుల శంకర్, బైరి వరలక్ష్మి లింగమూర్తి, 63వ డివిజన్ అధ్యక్షులు దోమ మహేందర్ రెడ్డి, అనిత రెడ్డి, మధ్యల శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థుల విద్యపై తల్లిదండ్రులు ప్రతిరోజు వారి యొక్క దినచర్య కార్యక్రమంలో భాగంగా శ్రద్ధ వహించాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం కాశిబుగ్గలోని స్కాలర్స్ హైస్కూల్ వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాలర్స్ విద్యాసంస్థ గత 28 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారని కొనియాడారు. కార్యక్రమానికి హాజరైన మరో అతిథి కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల అభివద్ధి విద్య ద్వారానే సాధ్యమని పాఠాలను బోధించే పాఠశాలను దేవాలయాలుగా భావించి కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టిఆర్ఎస్ఎంఏ నాయకులు భూపాల్ రావు, రమేష్ రావు, వెంకటేశ్వరరావు, బిల్లా రవి, సీఏ గూడూరు సతీష్, స్కాలర్స్ హై స్కూల్ చైర్మన్ సంఘ వెంకట్రాజం, స్కూల్ కరస్పాండెంట్ జీవనజ్యోతి, ప్రిన్సిపాల్ నాంపల్లి అశోక్, అకాడమిక్ ఇంచార్జి సాజియా అంజుమ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి



నవతెలంగాణ-కాజీపేట

కార్మికుల సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట బాపూజీ నగర్ గెస్తేమనే ప్రార్థన మందిరంలో కార్మికుల కొరకు ఐదువేల రూపాయల విలువ గల సంపూర్ణ ఆరోగ్య పరీక్షల ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నాయకులు గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించరు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను చేసుకోవాలని ప్రతి ఒక్క కార్మికులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విద్య వద్యం ఆరోగ్యం లక్ష్యంగా రాష్ట్రం వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, ఆర్టిఏ మెంబర్ కాటాపురం రాజు, రైతు విమోచన సమితి మెంబర్ సుంచు కష్ణ, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, పాలడుగుల శివకుమార్, కోంద్ర శంకర్, బరిగెల వినయ్, సిరిపాక కుమార్, బొల్లె కుమారస్వామి, సిలివేరు మల్లికార్జున్, సిరిల్ లారెన్స్, ఎండి సోనీ, మరియాల కష్ణ, మాతంగి మోహన్, బండి చందర్, శేఖర్ ,పసునూరి మనోహర్, కాజీపేట పెయింటర్ యూనియన్ అధ్యక్షులు గబ్బేట ఎల్లేష్, మధు గబ్బెట కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యం ద్వారానే క్షయ నిర్మూలన

టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధార్ సింగ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రజల భాగస్వామ్యం ద్వారానే 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించగలమని టిబి ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ సుదార్ సింగ్ అన్నారు. ప్రపంచ టీబి దినోత్సవ సందర్భంగా మంగళవారం 14వడివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్ లో కీర్తి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు బ్రేకింగ్ ద బ్యారియర్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి సదార్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచిత వైద్య సేవలు పొందాలన్నారు. క్షయ వ్యాధి స్లామ్ ఏరియాలలో ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో మహిళా సంఘాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో క్షయ నివారణ విభాగం ఎస్ టి ఎస్ సుభాషిణి, పబ్లిక్ హెల్త్ మేనేజర్ వైకుంఠం, బ్యారియర్స్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రభాకర్, రాధిక జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్ ఏఎన్ఎం లావణ్య అంగన్వాడి టీచర్స్ లత, రత్నశ్రీ, ఆశావర్కర్ విజయ ఆర్పీలు అనిత, శ్రీలత పాల్గొన్నారు.

సహారా ఇండియా పరివార్ లైసెన్స్ రద్దుచేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సహారా ఇండియాను ప్రభుత్వం రద్దుచేసి బాధితులకు రావాల్సిన బకాయిలను వెంటనే అందించాలని సహారా ఇండియా బాధితుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు ఆర్థికంగా సర్వం కోల్పోయి జీవచ్ఛవంలా జీవిస్తున్నామని వారు వాపోయారు.హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా జన ఆందోళన మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పూజిత మిశ్రా మాట్లాడుతూ ఆల్ ఇండియా జన ఆందోళన మోర్చా ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి ప్రభుత్వం తలొగ్గి 5000 కోట్లను విడుదల చేయగా వాటిని దారి మళ్ళి ఇస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.సహారా ఇండియా లాంటి కంపెనీలను దేశంలో రద్దుచేసి బాధితులకు సత్వరం న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జాగతి పోలీసు కళాబృందంచే అవగాహన

నవతెలంగాణ-వేలేరు

వరంగల్ సిపి ఏవి రంగనాథ్ ఆదేశం మేరకు జాగతి పోలీసు కళాబందం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న మూఢన మ్మ కా ల వల్ల దుష్ఫలితాలు, సైబర్ నేరాలు, మత్తుపదార్థాల అలవాటు ఉన్నవారు అసాంఘి క నేరాలకు పాల్పడుతున్న తీరు అప్రమత్తంగా ఉండాలనే సందేశంతో వివిధ కళారూపాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమ ఏర్పాట్లను సర్పంచ్ జోడుముంతల రమేశ్ నిర్వహించారు. కార్యక్రమంలో వేలేరు ఏఎస్ఐ భీంరెడ్డి, సతీశ్, ఉప్పలయ్య, కాళాబందం పోలీసులు ఏఎస్ఐ నాగమణి, వేంకటేశ్వర్లు, రత్నయ్య,నారాయణ,విక్రం రాజు,శ్రీనివాస్,చిరంజీవి, వైస్ ఎంపిపి అంగోతు సంపత్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బస్సులు పునరుద్దరించాలని ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని ఆర్టీసీడిపోలో గతంలోఉన్న బస్సులను తిరిగి పునరుద్ధరించాలని బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో బస్టాండ్ నుండి భూపాలపల్లికి వెళ్లే ప్రయాణికుల బస్సులను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి మాట్లాడుతూ గతంలో పరకాల ఆర్టీసీ డిపో నుండి 100కు పైగా బస్సులు ఉండడంతో ప్రయాణికులకు రవాణా మార్గం సులువుగా ఉండేదని తొందరగా గమ్మే స్థానాలు చేరుకునే విధంగా సమయపాలన ఉండేది అన్నారు. నేడు భూపాలపల్లి ఆర్టీసీ డిపోకు బస్సులను పెద్దమొత్తంలో తరలించడం వలన ప్రయాణాలు చేయాలంటే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇబ్బందులను అధిగమించేలా తిరిగి పరకాల ఆర్టీసీ డిపో లోనే ఎక్కువ బస్సులను తీసుకురావాలని, ఆ బస్సులను పరకాల -భూపాల్ పల్లి ,హైదరాబాద్ తో పాటు గతంలో ఎలాగైతే రూట్ ద్వారా బస్సులు నడిపారో యధావిధిగా అలాగనే నడుపు బస్సులను నడిపేలా ప్రత్యేక చూపాలని డిపో మేనేజర్ను కోరారు.

ఈ సందర్భంగా స్థానిక డిపో మేనేజర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ,ఆర్ఎం దష్టికి తీసుకెళ్లి సమస్యను సాల్వ్ చేసేలా ప్రయత్నిస్తానని చెప్పడంతో ధర్నా రాస్తారోకోను విరమించారు .ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సోద రామకష్ణ, వార్డు కౌన్సిలర్లు, నాయకులు ,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభపాటవ పోటీలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు గణితాన్ని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, రీజనల్ సైన్స్ సెంటర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ సాయిని అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం కె, ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ మ్యాథమెటిక్స్ డేను నిర్వహించారు. అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పై వివిధ రకాల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రధానం చేశామని తెలిపారు. గణిత సమస్యల సాధన ద్వారా నిత్యజీవితంలో అనేక సమస్యలను పరిష్కరించవచ్చని,విద్యార్థులలోని సజనాత్మక శక్తులను వెలికి తీయడానికి గణిత పోటీలు సహకరిస్తాయన్నారు. రీజినల్ సైన్స్ సెంటర్లో 69 రకాల ఎగ్జిబిట్లు ఉన్నాయని, విద్యార్థులందరూ రీజినల్ సైన్స్ సెంటర్ ను సందర్శించాలని, ప్రయోగాత్మకంగా సైన్స్ అంశాలను గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా సైన్స్ సెంటర్ సందర్శనకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

వివిధ తరగతుల విద్యార్థులు తయారు చేసిన గణిత సంబంధ నమూనాలు, ప్రాజెక్టులు , వివిధ రకాల చార్ట్ లను ఎగ్జిబిషన్ లో ప్రదర్శించామన్నారు. క్విజ్ పోటీలకు జడ్జిగా కె.మోహన్ రావు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రమణారావు, జె.ఉమారాణి, జి.శ్రీనివాస్,కె.సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీరావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, వి.మమత, ఆమంచ రవికుమార్,కె.మాధవి, జి.సుందర్, టి.మురళి, బి.రవీందర్,ఓ. కష్ణ, కె.మోహన్ రావు, ఏ.నీల,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ ఎండి జాహెద్ లు పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి ఏకశిలా హై స్కూల్‌లో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయ బందం సాంప్రదాయ దుస్తులలో పాల్గొని ఉగాది వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పంచాంగ శ్రవణంతో పాటు ఉగాది పచ్చడి తయారుచేసి ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడారు. హిందువుల తొలి పండుగ ఉగాది అని ఉగాది రోజు చేసిన ఉగాది పచ్చడి తీసుకోవడం వలన రుతువుల మార్పిడితో ఏర్పడే అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు అని అన్నారు. అంతేగాక ఈ శోభకతు నామ సంవత్సరంలో తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గౌరు సువిజాతిరుపతిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జి.ఫణిమోహన్‌రావు, అడ్మిన్ ఇంచార్జ్ జి.రాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని ఉగాది వేడుకలను విజయవంతం చేశారు.



సుధాకర్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే చల్లా


నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని గూడెప్పాడ్ క్రాస్ వద్ద ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నమతబాజీ సుధా కర్ ఇంటిలోకి లారీ దూసుకెల్లగా దెబ్బతిన్న ఇల్లుని మంగళవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకులతో కలిసి పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ నమతబాజీ సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వం అందించే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి భరోసా కల్పించారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పోదిల రామ్మూర్తి,పోదిల సుదర్శన్, కాడబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి,వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక-రాజు, ఆత్మకూర్ గ్రామ అధ్యక్షులు పావని రవీందర్, సర్పంచ్ సావురె కమల రాజేశ్వరరావు భాషబోయిన సాగర్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 22 మార్చి 2023



ఈనెల 24చలో హైదరాబాద్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈనెల 24న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు. విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల 2022 సంవత్సరానికి సంబంధించిన వేతన సవరణ, విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు బ్రిటిష్ కాలం నాటి 1946 స్టాండింగ్ అడ్జెస్టింగ్ సర్వీస్ రూల్ రద్దు చేసి ఏపీ సెబ్ సర్వీస్ రూల్ గానీ, దశాలవారి గా డిపార్ట్ మెంట్ పోస్ట్ కు కన్వర్షన్ చేయాలని అన్నారు. ఆర్టిజన్ విద్యుత్తు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కొరకు, ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తి అయిన జూనియర్ లైన్ మెన్‌లకు పదోన్నతులు ఇవ్వాలని అన్నారు. డిమాండ్ల సాధనకు హైద్రాబాద్ (ఖైరతాబాద్) విద్యుత్ సౌధ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు, అన్ని విభాగాల కార్మికులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లా రేగొండ 132/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం నుండి నాడు జీబ్ యాత్ర అబ్బాపూర్ గోరి కొత్తపల్లి రంగారావుపల్లి ములుగు గోవిందరావుపేట, తాడ్వాయి, మేడారం ఏటూరు, నాగారం, మంగపేట, కమలాపురం, రాజుపేట మీదుగా భూపాలపల్లి ములుగు జిల్లాలలో జరిగే ధర్నాల గురించి చైతన్యపరిచారు.

24న పంచాయతీ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-మహదేవపూర్

ఈ నెల 24న ఉదయం 11 గంటలకు మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అవార్డుల ప్రదానం జరుగుతుందని మండలంలోని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెల్లుతున్న సర్పంచులు, కార్యదర్శులకు పంచాయితీ అవార్డుల పదానం సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని ఎంపీపీ బి రాణీబాయి రామారావు ప్రకటనలో కోరారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు.

ఆధార్ అప్డేట్ చేసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-మహదేవపూర్

గ్రామ ప్రజలందరూ ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని సర్పంచ్ శ్రీపతిబాపు మంగళవారం కోరారు. తగిన డ్యాక్యుమెంట్స్ తో,ఆధార్ కార్డు తో పాటు పాస్ పోర్ట్,డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఓటర్ ఐడి,రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వంటి ఆధారాలతో ఆధార్ సేవా కేంద్రాల్లో నిర్ణిత రుసుము రూ.50తో ఆధార్ రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్డేట్ చేసుకోకపోతే ప్రభుత్వం నుండి వచ్చే అనేక సంక్షేమ పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఆధార్ కూడా రెన్యూవల్ కార్డు లాంటిదేనని, ప్రతి పది సంవత్సరాలకు ఒక్కసారి ఏదైనా అడ్రస్ మార్పులు, చేర్పులు ఉంటే ఆధార్ లో అప్డేట్ చేసుకోవాలని అన్నారు. ఇంటి యజమాని ఆధార్ కార్డు అప్డేట్ అయితే కుటుంబంలోని అందరూ ఈజీగా ఆధార్ రెన్యూవల్ చేసుకోవచ్చని అన్నారు. ఆధార్ లోని వివరాలకు డ్యాకుమెంట్స్ సరిపోనప్పుడూ గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చని అన్నారు.

రేపు పీఏసీఎస్ మహా జన సభ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా జన సభ సమావేశం రేపు(గురువారం) ఉదయం 11 గంటలకు సంఘ కార్యాలయంలో అధ్యక్షులు సల్ల తిరుపతయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈఓ రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, పుర ప్రముఖులు, తదితరులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.



ఆలయ అభివృద్ధికి చల్లా విరాళం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కిష్టారావుపేటలో లక్ష్మి దేవర బోనాల పండుగ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి సతీమణి మాజీ ఎంపీపీ చల్ల సుజాత గ్రామస్తులతో పాల్గొన్నారు. ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో, ఉండాలని కోరారు. అనంతరం లక్ష్మి దేవర బోనాల కమిటీ సభ్యులు శాలువాతో వారిని సన్మానం చేసారు. ఆలయ అభివృద్ధికి కాటారం మాజీ ఎంపీపీ చల్లా సుజాత నారాయణ రెడ్డి రూ.5,000 విరాళం అందజేశారు. వారి వెంట కమిటీ సభ్యులు, పూజారులు, గ్రామస్థులు ఉన్నారు.

వెల్లువిరిసిన వసంత ఋతువు చిగుళ్లు

పల్లెల్లో జరగనున్న తెలుగు సంవత్సరాది సంబరాలు నేడు ఉగాది పండుగ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉగాది పర్వదిన వేడుకలను నేడు బుధవారం శుభకత్ నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలుగు సంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించుకొనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు.పల్లెల లోగిళ్ళలో పచ్చదనం,రైతన్నలు ఏరువాక ప్రారంభానికి సూచికగా,ఆరు షడ్రుచులతో పచ్చడి,పిండి వంటకాలు తదితరవి ఉగాది పర్వదినాన్ని రైతులు ఘనంగా జరుపుకుంటారు.అన్ని వర్గాల ప్రజలు ఉగాది ఉత్సాహంలో ఉరకలేసి పల్లె,పట్నం తేడా లేకుండా వసంత ఋతువు ప్రారంభోత్సవంతో ఉగాది పచ్చళ్ళు రుచి కమ్మదనంతో నోరూరించనుంది.



వేగువజామునే మహిళలు నిద్రలేచి తమ ఇంటి ఎదుట వాకిళ్ళు శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులతో అలంకరించనున్నారు.ప్రతి ఇంట్లో పచ్చని మామిడి తోరణాలు, రంగురంగుల పులదండలు వెల్లివిరుస్తాయి. పిల్లలు,పెద్దలు తెలుగు సాంప్రదాయం వెల్లివిరిచేలా తెలంగాణ సాంస్కతి చాటేలా దుస్తులు ధరించి సందడి చేయనున్నారు.



షడ్రుల పచ్చడి...

ఉదయం ప్రతి ఇంట్లో షడ్రుచుల ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని అరగించనున్నారు. వేకువజామున పిల్లలు, పెద్దలు నువ్వుల నూనెతో తలంటుకొని స్నానాలు ఆచరించి కంకణాలు ధరించి కొత్త పాత్రలో కొంగొత్త మామిడి కాయలు,కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేప పూవు, ఉప్పు, కారంతో కలిసి నోరూరించే ఉగాది పచ్చడి తాగనున్నారు.ఉగాది పచ్చడి సర్వ రోగాలకు నిరోధించడానికి పని చేస్తోందని ప్రజల ప్రగాఢ నమ్మకం.

ఉల్లి ధర తగ్గినా....దిగలే ?

వ్యాపారుల కృత్రిమ కొరత కిలో రూ.10 అయిన... రూ.20కి విక్రయం

ఉల్లి ధరలు ఇలా
టోకు వ్యాపారులు..
తెల్ల ఉల్లిగడ్డలు కిలో రూ..20
ఎర్ర ఉల్లిగడ్డలు కిలో రూ.18
చిల్లర వ్యాపారులు
తెల్ల ఉల్లిగడ్డలు కిలో రూ.25
ఎర్ర ఉల్లిగడ్డలు కిలో రూ.20



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉల్లిదర తగ్గిన వ్యాపారులు తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పంట దిగుబడి క్రమంలో ఉల్లి రైతులకు నష్టాలే మిగులుతుండగా వినియోగదారులపై బారమే. వ్యాపారుల మాయాజాలంతో ధరలు తగ్గకపోగా వినియోగదారుల చేతి చమురు వదులుతొంది.పంట దిగుబడులు మార్కెట్ ను ముంచెత్తుతుండగా గత వారం రోజులుగా ఉల్లి ధరలు నెల చూపులు చూస్తుండగా వ్యాపారులు మాత్రం తగ్గించకపోవడం విడ్డురం.రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.400,గరిష్టంగా రూ.1000 ధర పలుకుతుండగా సదరు ధరల క్రమంలో కిలో రూ.10 మాత్రమే ఉండాలి కానీ వ్యాపారులు రూ.20 కి విక్రయిస్తున్నారు.

సిండికేట్ తో వినియోగదారులపై భారం...

సిండికేట్ గా మారిన వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మండలానికి మంతని, పెద్దపల్లి, గోదావరిఖని,భూపాలపల్లి నుంచి నిత్యం ఐదు క్వింటాళ్లు, జిల్లాకు హైదరాబాద్, కర్నూల్, మహారాష్ట్రలోని అకొల, గుజరాత్ రాష్టాల నుంచి నిత్యం వెయ్యి తన్నులకు పైగా ఉల్లిగడ్డ దిగుమతి అవుతున్నట్లుగా తెలుస్తుంది. రైతులు విక్రయించే సమయంలో కిలో సగటున రూ.5 నుంచి రూ.8 పలుకగా, వ్యాపారి నుంచి వినియోగదారులకు చేరే సరికి ధర అమాంతం పెరుగుతుంది. ధరల హెచ్చుతగ్గులను నియంత్రణ చేయడంతోపాటు, సరుకులు సరసమైన ధరలకు వినియోగదారులకు చేరేలా ధరల నియంత్రణ కమిటీ చర్యలు చేపట్టాల్సి ఉండగా సదరు కమిటీ ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..



వేగంగా కొనసాగుతున్న
అభివృద్ధి పనులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతూండ్ల గ్రామం నుంచి పంట పొలాలకు వెళ్ళేందుకు టేకులకుంట, చింతలకుంట మీదుగా పెద్దతూండ్ల ప్రధాన రహదారి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మంజూరైన రూ.90 లక్షలతో చేపట్టిన అభివృద్ధి మెటల్ రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేశారు. గ్రామ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య దగ్గరుండి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూస్తూ వేగవంతంగా నిర్వహిస్తున్నారు. పంట పొలాల మీదుగా మెరుగైన రవాణా సౌకర్యం కావడంతో ఈ ప్రాంత రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు ఈసారైనా సాయం అందేనా..?

నవతెలంగాణ- చిట్యాల

ఇటీవల గత మూడు రోజుల నుండి కురిసిన అకాల వర్షాల కారణంగా మిర్చి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్ట పో యారు .ప్రతి సంవత్సరం ప్రకతి వైపరీ త్యాల వల్ల అకాల వర్షాల కారణంగా రై తులు తమ చేతికి అందే పంటలు నష్టపో యిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గతంలో ప్రభుత్వాలు నష్టపరిహారాన్ని అం దించాయా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఏటా రైతులు అప్పుల పాలై పెట్టుబడులు పెట్టి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రకతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతు న్నాయి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతి నిధులు వచ్చి కంటి చూపు చర్యగా పరిశీ లిస్తూ



రైతులను మభ్యపెడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ఏ ఒక్కనాడు పంట నష్టం అందలేదని అధికారులు మాత్రం నష్టపోయిన రైతులు పంటలను పరిశీలించి నివేదికలు రాసి ప్రభుత్వానికి పంపిస్తూ కాలయా పన చేస్తున్నరని పలువరు రైతులు ఆరోపిస్తున్నారు. నష్టపోయిన పంటలను అం చనా వేసిన నివేదికలు వ్యవసాయ కా ర్యాలయంలో రైతుల ఇచ్చిన జిరాక్స్ కాపీ లు అటకెక్కుతున్నాయని పేర్కొంటున్నా రు. ఈసారైనా రైతుకు సాయం అందు తుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతు న్నాయి. తూతూ మంత్రంగా రైతుల పంటచేయులకు వెళ్లి పరిశీలించడమే తప్ప రైతుల్ని ఆదుకున్న దాఖలు లేవని రైతు లు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కాటారం

మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కొరకు నిర్వహించు మార్చి 28 వ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి కాటారం మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందన్నారు. వర్గీకరణతోనే మాదిగలకు సమన్యాయం జరుగుతుందని, దీనికోసం మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకొని వర్గీకరణ అంశాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టాల చూడాలని కోరారు. 28వ తేదీ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర మహా దారుణాలు విజయవంతం చేయాలని కాటన్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్, మంతెన చిరంజీవి, శ్రీనివాస్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



పేపర్ లీకేజీని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ పేపర్ లీకేజీ పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుడపాక సుమన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం తహసిల్దార్ ఇక్బాల్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో ఉన్న 30లక్షల మంది నిరుద్యోగ విద్యార్థుల భవిష్యత్తు కోసం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన కొద్దీ సేపటికే అరెస్టు చేసిన తరువాత హౌస్ అరెస్టు చేసిన కూడా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించడం వల్ల ప్రభుత్వం దిగివచ్చి పరీక్షలు రద్దు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ విద్యార్థులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని దీనికి కారణమైన చైర్మన్ ను పదవి నుండి తొలగించి సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రాపూరి ప్రవీణ్,మహిళా కన్వినర్ నిర్మల, ఆర్గనైజషన్ సెక్రెటరీ బొడ్డు రాజు కుమార్, మైనారిటీ కన్వినర్ అమీన్, రేగొండ మండల్ కన్వినర్ ముద్దమల్ల రాజేందర్,రాజన్న, రాకేష్ తదితరులున్నారు.

మౌలిక వసతులు లేక ప్రజల ఇక్కట్లు

బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం

నవతెలంగాణ- ములుగు

జిల్లా ఆస్పత్రిలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం అన్నారు. పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి ఆధ్వర్యంలో మంగళవారం ములుగు ప్రభుత్వ ఆసుపత్రి నీ పరిశీలించారు. ఆస్పత్రి సూపరేండెంట్ డాక్టర్ జగదీష్ ను కలిసి ఆస్పత్రిలోని పరిస్థితిని సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. సిరికొండ బలరాం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా ములుగు ప్రభుత్వ 100 పడకల హస్పిటల్ ని పర్యవేక్షణ చేయడం జరిగిందని అన్నారు. మౌలిక వసతులకు నోచుకోలేక పూర్తిస్థాయిలో వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల గర్భిణీ ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే సరైన సిబ్బంది లేక వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కీ తరలిస్తున్న మార్గమధ్యలో చనిపోవడం జరిగిందని అన్నారు. దానికి పూర్తి బాధ్యత ములుగు ఆసుపత్రి సిబ్బంది వహించాలని అన్నారు. ములుగు ఏరియా ఆసుపత్రికి కావాలసిన డిపార్ట్మెంట్లలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో విమర్శించారు. రాత్రి వేళలో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అందుబాటులో డాక్టర్లు ఉండడం లేదని అన్నారు. ములుగు ఏరియా హాస్పటల్లో బ్లడ్ టెస్టుల్లో, ఇతర టెస్టుల్లోక వెళితే అర్హత లేని వాళ్ళతో టెస్టులో చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, ములుగు జిల్లా నాయకులు భూక్య జవహర్ నాయక్, యువమోర్చా ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి హరీష్ ,జిల్లా కార్యదర్శి గుమ్మేడేల్లి లక్ష్మణ్ వెంకటేష్ పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'మన ఊరు మనబడి' పనులు

ఈనెల ఆఖరి వరకు గడువు

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ ?

నిర్లక్షం వీడని అధికారులు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలోని మన ఊరు మనబడి నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాలు నెరవేరడం కష్టమే అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి గల కారణం అధికారుల నిర్లక్ష్యం గుత్తేదారుల అలసత్వం అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నెల చివరి వరకు పనులు పూర్తి అవ్వాలని కలెక్టర్ కష్ణ ఆదిత్య గత రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలోని మన ఊరు మనబడి నిర్మాణ పనులు చూస్తే అచ్చే నెల చివరి వరకు కూడా నిర్మాణ పనులు పూర్తి అయ్యే పరిస్థితులు లేవు. మండలంలోని ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల, బుట్టాయిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాల, గుర్రెవుల మండల పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల లక్ష్మీపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలలో మన ఊరు మనబడి నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. ముప్పనపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ముప్పనపల్లి పాఠశాలలో భవనాల మేజర్, మైనర్ రిపేరింగ్ పనులు మొదలుపెట్టనేలేదు డైనింగ్ హాల్, కిషన్ షెడ్, నీటి సంపు, మరుగుదొడ్ల, పాఠశాల ప్రహరీ గోడ పనులు నాణ్యత లోపంతో బీటలు భారీ ఎక్కిరిస్తు న్నాయి. గుర్రెవుల మండల పరిషత్ పాఠశాలలో ప్రహరీ గోడ



నిర్మాణం మొదటి దశలో ఉండగా డైనింగ్ హాల్ కిషన్ సెడ్, టాయిలెట్స్ తదితర నిర్మాణ పనులు గుత్తేదారులు తమ ఇష్టా రీతిలో నాణ్యత లోపంతో నత్తనడకన నిర్మాణ పనులు చేస్తున్నారు. బుట్టాయి గూడెం లక్ష్మీపూర్ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు మనబడి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా అధ్వానంగా ఉన్నాయి. గతంలో మన ఊరు మనబడి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రులు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ వారి ఆదేశాలను గుత్తేదారులు అధికారులు ఖాతరు చేయ కపోవడం వెనుక అంతర్యం ఏమిటని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మన ఊరు మనబడి నిర్మాణ పనులు పది రోజుల్లో పూర్తి అవ్వాలని ఉద్దేశంతో గుత్తే దారులు పనులను పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మాణం చేపట్టే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఇం జనీరింగ్‌శాఖ అధికారులు స్పందించి నిర్మాణ పనులకు అందుబాటులో ఉంటూ నాణ్యత లోపించకుండా చూడా ల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

టాయిలెట్స్ కి పాత తలుపు...

లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో



మరుగుదొడ్లకు పాత తలుపులు పెట్టిన వైనం నెలకొంది. ఈ తతంగం చూస్తుంటే కాంట్రాక్టర్లు పనులను నాణ్యత లోపంతో చేశారని తెలుస్తోంది. ఇప్పటికైనా మండలంలో మన ఊరి మనబడి పనులపై అధికారులు నిగా పెట్టి నాణ్యత ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ నెల చివరి వరకు పూర్తి చేస్తాం

.: పంచాయతీరాజ్ ఏఈ బిక్షపతి

కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండలంలోని మన ఊరు మనబడి నిర్మాణ పనులు ఈ నెల చివరి వరకు పూర్తి చేస్తాము,నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

అధిక రుణాలు అందిచాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ టి.ఎస్, దివాకర అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ కార్యాలయంలో బ్యాంకర్ల అధికారులతో జిల్లా కలెక్టర్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు పోవాల న్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ, హౌసింగ్ లోన్, ఎడ్యుకేషన్ లోన్ క్షుణ్ణముగా సమీక్షించారు మరియు బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రు ణాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్దిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. పెండింగ యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్ధి దారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతు వేదికలు ఉన్నాయని ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకనెందుకు పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కషి చేయాలి అన్నారు పట్టణ ప్రాంతంలో వీధి వ్యాపారుల రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు. విద్యారుణాలు కూడా అదే అధిక మొత్తంలో ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ రాజేంద్రప్రసాద్, నాబార్డ్ ఏజిఎం, రవి, డిఆర్‌డిఏ పీడి పురుషోత్తం, ఎల్‌డిఎం ఎ తిరుపతి అధికారులు పాల్గొన్నారు.



గున్నాల రాజకుమారి సేవలు అభినందనీయం


జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

20 సంవత్సరాలుగా ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న గున్నాల రాజకుమారి సేవలు అభినందనీయమని ములుగు జిల్లా సమగ్ర శిక్ష విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికురాలు గున్నాల రాజకుమారి 20 సంవత్సరాలుగా విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష పక్షాన ఆమె కషిని గుర్తించి మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు జి సాంబయ్య, జండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి, డిసిఇబి ములుగు కార్యదర్శి విజయమ్మ, ఉపాధ్యాయులు క్యాతం రాజేందర్, పిట్టల మల్లయ్య, బానోతు దేవ్ సింగ్, శిరూప సతీష్ కుమార్, తోట చంద్రమౌళి, గుండేటి మమత, సంఘ చేరాలు శివనాధుని శారద బైకాని రజిత తదితరులు పాల్గొన్నారు.


ఈనెల 31 లోపు ఉపాధ్యాయుల బిల్లు చెల్లించాలి : ఎస్టీయూ


నవతెలంగాణ - ములుగు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అనేక రకాల బిల్లులను పెండింగ్‌లో ఉంచిం దని వాటిని ఈ నెల 31 లోగా విడుదల చేయాలని, లేని పక్షంలో ఉపాధ్యాయ ఉద్యోగుల పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయడం తప్పదని ఎస్టియు టిఎస్ జిల్లా అధ్యక్షు లు ఏళ్ల మధుసూదన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని ఎస్టీయు భవన్ లో జిల్లాశాఖ అత్యవసర సమావేశం ఏ ర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం కొంతమందికి స్వార్థానికి రాష్ట్ర బడ్జెట్ను వాడుకొని ఉపాధ్యాయ ఉద్యోగులకు అనేక రకాల బిల్లులను పెండింగ్ పెట్టారనిమ అన్నారు. అన్ని రకాల బిల్లులను ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా చెల్లించాలన్నారు. లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కనీసం ముఖ్యమంత్రి స్థాయిలో ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా ఉండడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా బడ్జెట్లో కేటాయింపులు చేస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. జిల్లా సంఘం బాధ్యులు ఇనుగాల సూర్యనారాయణ, మోడ్ కసంసింగ్, బానోతు లలిత, సారికి బంగారు నాయుడు, దేవి, సుజాత అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
9
హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 22 మార్చి 2023





































ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోరీ


నవతెలంగాణ-గూడూరు

తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై దిలీప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇమ్మడి సురేష్ శనివారం సాయంకాలం విధులు అనంతరం తాళం వేసుకొని తిరిగి సోమవారం ఉదయం విధులకు హాజరయ్యే క్రమంలో తాళం గమనించడంతో తీసి ఉండడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలించగా టీవీ, కంప్యూటర్ సిపి దొంగలించినట్లు గుర్తించి వెంటనే గూడూర్ పోలీసులకు సమాచారం అందించారు. సురేష్ ద్వారా ఫిర్యాదు అందుకున్న ఎస్సై దిలీప్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్ సేకరించినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ





వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు : ఏసీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎవరైనా వ్యక్తిగత ప్రతిష్టకుభంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే వారిపైచర్యలు తీసుకుంటామని ఏసీపీ డి.రఘుచందర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాఘవేందర్‌తో కలిసి మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా కొందరు సమాజంలోని గుర్తింపు గల వ్యక్తులు, వ్యవస్థలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం చేస్తున్నారని, తద్వారా వ్యక్తిగత గౌరవానికి, స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా, శాంతి భద్రతలకు విఘాతం తలెత్తే అవకాశం ఉందని, ఎదుటి వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా, అసభ్యంగా దూషిస్తూ ఎవరైనా సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. అసత్య ప్రచారాలు చేసే సోషల్ మీడియా వేదికలపై పోలీసుల నిఘా ఉంటుందని, సమాచార సందేశ గ్రూప్ అడ్మిన్లు బాధ్యులు అవుతారని తెలిపారు.

విద్యార్థులకు యూనియన్ బ్యాంకు చేయూత



నవతెలంగాణ-గూడూరు

గూడూరు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీఎస్ బాలికల పాఠశాల గూడూరు పదవ తరగతి బాలికలకు పరీక్షల నిమిత్తం గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ పరీక్షలకు సరిపడు ఉపకరణాలు పెన్నులు, పెన్సిల్, రబ్బర్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మేనేజర్ బన్సీలాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం ఎంచుకొని చదవాలని, ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి స్థిరపడాలని భవిష్యత్తులో సమాజంలో తోటి వారికి సహాయపడాలని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడి అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సోషల్ మీడియా వేదికగా మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన బీజేపి దళిత మొర్చా నాయకుడు,మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం కడియం యువసేన నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం యువసేన నాయకులు విలేకరులతో మాట్లాడుతూప్రతిపక్షాలు సైతం తమనాయకుడిని ప్రశంసిస్తుంటే, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా సాగుతున్న తమ నాయకుడిపై మాట్లాడే హక్కు ఎవరికీ లేదని, చిల్లరగా తిరిగే వ్యక్తులు ద్వంద అర్థాలతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మరోమారు ఇలాగే కొనసాగితే వారిని ఊర్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్,కడియం యువసేన నాయకులు ఎలమకంటి నాగరాజు, జీడి ప్రసాద్, ఇల్లందుల విజయ్, భూక్య రవి, మేకల శ్రీకాంత్, గుగులోత్ సుమన్, నీరటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కంటి వెలుగు' శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని తహశీల్దార్ రమేష్ బాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధ రహిత సమాజ నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలతో పాటుగా, అద్దాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచేలా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాడని కితాబిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాము, పార్టీ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగమూర్తి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, డాక్టర్ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఏఎన్ఎం హరిత, అంగన్వాడీ టీచర్ రేణుక, ఆశావర్కర్లు కవిత, సునిత, శోభ, మంజుల, రంజిత పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు భారీ నష్టం వాటిల్లిందని, ప్రతి ఒక్క రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట నీళ్ల పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన పంటల వివరాలను సేకరిస్తుందని, రైతులకు అన్ని విధాలు అండగా ఉంటుందన్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్ణయం మేరకు మండల ప్రాదేశిక సభ్యుల గ్రామాల వారీగా ఆత్మీయ సమ్మేళనలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు జాటోత్ నెహ్రూ నాయక్, కేతిరెడ్డి సోమ నరసింహా రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, మండల నాయకులు శ్రీరాం సుధీర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బందు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, ఈరెంటి శ్రీనివాస్, కొరిపల్లి మాజీ సర్పంచ్ విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకటరామయ్య, లింగమూర్తి, మండల కో ఆప్షన్ సభ్యుడు ముజీబ్, సర్పంచ్ భాస్కర్, సోమన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలి

రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ప్రొఫెసర్ డాక్టర్ మతిన్ హమ్మద్

నవతెలంగాణ-పాలకుర్తి

పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దృష్టి పెట్టాలని రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర విద్య పరిశోధన సంస్థ ప్రొఫెసర్ మతిన్ హమ్మద్ సూచించారు. మంగళవారం మండలంలోని పాలకుర్తి, చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా దృష్టి పెట్టాలని సూచించారు.పదవ తరగతి పరీక్షలకు పది రోజుల సమయం ఉన్నదని, ప్రతి విద్యార్థి పదికి పది జీపీఏ సాధించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. పదవ



తరగతి విద్యార్థులు రానున్న పది రోజులు అత్యంత కీలకంగా భావించి పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధులు కావాలన్నారు. ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన ఆరు ప్రశ్నాపత్రాల పై పూర్తిస్థాయి అవగాహన పొందాలని సూచించారు. పంచ సూత్రాల ఆధారంగా ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఎక్కువ మార్కులను సాధించేలా వివిధ సబ్జెక్టులలో ఉదాహరిస్తూ మార్గ నిర్దేశం చేశారు. జవాబు పత్రంరాసే విధానము ప్రశ్నలను అవగాహన చేసుకునే తీరు ముఖ్యమన్నారు. క్లిష్టమైన అంశాలను మైండ్ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా సులభంగా అవగాహన చేసుకోవచ్చుని ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు చక్కగా ప్రతిస్పందించేలా ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలన్నారు.ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఆత్మస్థైర్యము నింపి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.శోభారాణి, పోతుగంటి నరసయ్య, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, అశోక్ కుమార్, నాగయ్య, ఉప్పలయ్య, అన్నావజుల నరసింహమూర్తి, దీప, మాలతి, విజయ కుమారి, రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'శోభకృత్' సంరంభం... నేడు ఉగాది పండుగ

తెలుగింట కొత్త సంవత్సర వేడుక - షడ్రుచుల సమ్మేళనంతో ఆనంద హేళ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మామిడాకులు, బంతిపూల తోరణాల లోగిలి.. సప్తవరణాలతో అలంకరించిన వాకిలి. వసంత కోకిల పాటలు. 'షడ్రుచులు' పంచుకొనే మమతానురాగాలు అన్నదమ్ముల అనుబంధాలు, అక్క చెల్లెళ్ల ఆప్యాయతలు. పెద్దల దీవెనలతో తెలుగెంట ఆనంద ఉత్సవాలు విరిసే సంవత్సరాది ఉగాది.హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా అద్దం పట్టే తొలి పండుగ చైత్రశుద్ధ పాడ్యమనాడు జరుపుకునే పర్వదినం ఇది. కొత్త జీవితానికి శుభారంభం పలికే ఉగాదికి మండల ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు.నామ సంవత్సరం బుధవారం ఈ ఏడాదంతా శుభలే జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మమతాను రాగాలు మెరిసే సంవత్సరాది ఉగాది.ఆత్మీయులతో షడ్రుచులు పంచుకునే పండుగ, అన్నదమ్ముల బంధాలు అక్కా చెల్లెళ్ల ఆప్యాయతలు పెద్దల దీవెనలు పొందే పర్వదినం ఈ ఉగాది.ఆరంభం నుంచి చివరి వరకు శుభం జరగాలని యావత్తు ప్రజానీకం కోరుకుంటుంది. హిందూ సంస్కృతికి అద్దం పట్టే తొలి తెలుగు పండుగను చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకోవడం ఆనవాయితీ కొత్త జీవితానికి శుభారంభం పలికే సమయం ఉగాది పర్వదినం.వసంత కోకిల పాటలు షడ్రుచుల కలయిక పులుపు, తీపి, ఉప్పు,కారం, చేదు, వగరుల సమ్మేళనమేఉగాది పచ్చడి లాంటిమిళితమైన జీవనప్రయాణానికి నిర్దేశం చేస్తుంది.వసంత రుతువు ఆరంభమయ్యేరోజే చైత్ర శుద్ధ అలాగే ఈరోజు అశ్విని నక్షత్రం ఉంటుంది.మాసాల్లో చైత్రం తిథుల్లో పాడ్యమి నక్షత్రాల్లో అశ్విని నక్షత్రం అగ్రభాగంలో ఉంటాయి. అంటే కాలచక్ర గమనంలో ఏ ఏడాదికి ఆ ఏడాది మళ్లీ మొదలయ్యే రోజునే తెలుగు సంవత్సరాది ఉగాదిగా పిలుచుకుంటాము. పాత సంవత్సరానికి వీడ్కలు పలుకుతూ షడ్రసోపేతమైనపచ్చడితో కొత్త ఏడాదికిస్వాగతం పలికేది ఈ పర్వదినం.

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత...

షడ్రుచులే మానవజీవన పరమార్థాలు. తీపి, చేదు, పులుపు, ఉప్పు, కారం, వగరులతో ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్నిభావాలను చెప్పే భావం ఇందులో ఉంది. పచ్చడిలోని ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి సూచిక.ఒక్కో అనుభవానికి ప్రతీక ఈ రుచులు ఇలా... బెల్లం తీపి : ఆనందానికి...ఉప్పు : జీవితం లోఉత్సాహం, రుచికి... వేప పువ్వు చేదు : బాధను కలిగించే అనుభవాలు... చింతపండు పులుపు : నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు... పచ్చి మామిడి ముక్కలు : వగరు, కొత్త సవాళ్లు... కారం : సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితి.

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పురోహితుల వద్దకు ప్రజలు బారులు తీరుతారు.తమ జీవితాలలో జరగబోయే పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటారు.తద్వారా తగిన నిర్ణయాలనుఆలోచించి తీసుకునే అవకాశం ఉంటుంది.పంచాంగ శ్రవణంలో తిథి,వారం, నక్షత్రం, యోగ కారణం అనే ఐదు అంశాల గురించి చర్చిస్తారు.పంచాంగ శ్రవణం మూలంగా చెడు కలలు రావు, పుణ్య నదులలో స్నానం చేసినంతఫలితం ఉంటుందని పండితులు చెబుతుంటారు. గోదానం చేసినఫలితం లభిస్తుందని, ఆయుష్షు పెరుగుతుందని అంటారు. ధన బలం, ఉద్యోగ వ్యాపారం,వ్యవసాయం ఇతర అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని వేదాలు చెబుతున్నాయి. అలాగే ఈ సందర్భంగా కవులు నూతన ఉత్తేజంతో తమ కళలకు పదును పెడుతుంటారు. కవులంతా ఒకచోట చేరి సాహిత్య సేవలో తరిస్తారు.

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారు : అరవపల శ్రీకృష్ణ శర్మ గ్రామ పురోహితులు, ఏ.ప్రమోదు కుమార్ శర్మ, కార్యనిర్వహణ అధ్యక్షులు, జనగామ జిల్లా



రాజు,బుధుడు ,మంత్రి సేనాధిపతి శుక్రుడై సస్య నిరాశాధిపతి చంద్రుడై ధాన్యాధిపతి మేఘ ఆర్ఘాధిపతి గురుడై రసాధిపతి బుధుడు అయినందున సర్వ సత్యములు చక్కగా ఫలించును. ప్రభుత్వం ప్రజలు పరస్పరం స్నేహభావంతో ప్రవర్తించుదురు. దేశమంతటా అధిక స్థాయిలో వర్షములు కురియును. చైత్ర వైశాఖ మాసమునందు ఎండలు ఎత్తుగాను అక్కడక్కడ శిలా సహిత అకాల వర్షములు కురియును.

ఈ సంవత్సరం ప్రజలు రోగ భయములు లేక సుఖ సంతోషాలను పొందుతారు.ఈ శోభకృతు నామ సంవత్సరం ప్రజలంతా ఆనందంగా జీవనం కొనసాగిస్తూ ఆ పరమేశ్వరుని కటాక్షాలు మీకు ఎల్ల వేళలా ఉంటాయని అన్నారు.



కడియం దిగజారుడు మాటలు మానుకో : బీజేపి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గౌరవం మరిచి, దిగజారుడు మాటలు మానుకోవాలని బీజేపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హితవు పలికారు. నియోజక వర్గకేంద్రంలోమంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి నాయకులను ఊర్లో తిరగనివ్వొద్దని, ఉద్దేశ్య పూర్వకంగానే కడియం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో గతంలో 1999లో బీజేపి మిత్రపక్షంతో గెలిచిన రోజుల్ని మరిచిపోయినట్టున్నాడని ఎద్దేవా చేశారు. పలుమార్లు తమ పార్టీ నాయకులు మోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను తీవ్ర పదజాలంతో మాట్లాడిన చూస్తూ ఊరుకున్నామన్నారు.ఇక ఉపేక్షించేది లేదని, మాటకు మాట సమాధానమిస్తామన్నారు. అధికారం చేతిలో ఉందని కేసులు పెడతారా...అనుభవ నాయకుడిగా ఉండి ఇలాంటి పనులు చేయడం సరైంది కాదన్నారు. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. అనేక సార్లు మంత్రిగా వ్యవహరించి నియోజకవర్గానికి మీరేం చేశారని ప్రశ్నించారు. దళిత మోర్చా నాయకుడు రడపాక ప్రదీప్ ఏదో అన్నారని అనుకుంటే, మీరు మాట్లాడింది మర్చిపోయారా అని ధ్వజమెత్తారు. ఇకనైనా పద్దతి మార్చుకోవాలని లేదంటే మేమే నిన్ను గ్రామాల్లో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, నాయకులు మధు నాయక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నేనే పీసీసీ మెంబర్‌ను : చెంచారపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజవర్గంలో పిసిసి మెంబర్‌గా తనను మాత్రమే అధిష్టానం డెలికేట్స్‌గా నియమించిందని, కొంత మంది తమకు తామే పిసిసి మెంబర్‌గా ప్రకటించుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాలతో నియోజకవర్గంలో హాత్ సే హాత్ యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి తనకు తానుగా పిసిసి మెంబర్‌గా ప్రచారం చేసుకుంటూ కార్యకర్తలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల చత్తీస్‌ఘడ్‌లో జరిగిన పార్టీ ప్లీనరీలో ప్రతాప్ రెడ్డికి అనుమతిని కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇకనైనా పిసిసి మెంబర్ అని చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మసాన్‌పల్లి లింగజి, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీన్, నాయకులు కట్ట కృష్ణ, మాజిద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి పిట్టల సతీస్, సలేంద్ర శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.



రైతులకు ప్రభుత్వంచే పరిహారమందిస్తాం

కలెక్టర్ కే.శశాంక

నవతెలంగాణ - దంతాలపల్లి

జిల్లాలోని వివిధ గ్రామాలలో అకాల వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులతో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక మంగళవారం నర్సింహులపేట, దంతాలపల్లి తొర్రూరు మండలాల్లో విస్తృతంగా జిల్లా అధికారులతో పర్యటించి పంట నష్టం జరిగిన రైతులకు భరోసా కల్పిస్తూ తగు సూచన, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతుల పంటచేళ్లను స్వయంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో పరిశీలించి, పంట నష్టం జరిగిన రైతులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రభుత్వంకు నష్టపరిహారానికై సర్వే చేయించి పరిహారమందేటట్లుగా ప్రభుత్వంకు నివేదిక పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. దంతాలపల్లి మండలం బొడ్లాడ శివారు తేజ్యా తండాలో పంటచేళ్లను సందర్శించి పంట నష్టాన్ని గుర్తించి రైతులకు సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వం నుండి పరిహారం అందిస్తామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ చత్రునాయక్, డిహెచ్ఎస్ ఓ.సూర్యానారాయణ, ఆర్డీవో ఎల్.రమేష్, తహసిల్దార్లు వివేక్, శివాని, నాగేంద్రబాబు, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మీ కుమార్, హార్టికల్చర్ రాకేష్, మండల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలి

మాజీ సైనికులు, డా కర్నల్ బిక్షపతి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మాజీ సైనికులు, డా కర్నల్ బిక్షపతి అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల లింగం అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బిక్షపతి మాట్లాడుతూ సామాజిక పరంగా ఎక్కువ సంఖ్యలో ఉన్న ముదిరాజ్‌లు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకునే దిశగా అడుగులు ముందుకు వేయాలన్నారు. ప్రతీ గ్రామంలో పెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కులస్తులు రాజకీయ పార్టీల్లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని అన్నారు. ముదిరాజ్ కులస్తులు ఎదుగుదలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా ఉండి రాజ్యాధికారం లక్ష్యంగా చేసుకుని పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ చిక్కుడు రాములు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, ఇప్పగూడెం గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు అన్నెపు రమేష్, కార్యదర్శి పిట్టల నరేందర్, పెద్దమ్మ గుడి చైర్మన్ పిట్టల శ్రీనివాస్, వీరస్వామి, గొడుగు అయిలయ్య, కొమురయ్య, శ్రీనివాస్,రాములు, మల్లయ్య, సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



అప్పారి వెంకటస్వామి సేవలు శ్లాఘనీయం

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా తమ ఉద్యోగాన్ని సైతం వదులుకుని కృషి చేసిన అప్పారి వెంకటస్వామి సేవలు శ్లాఘనీయం అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక ప్రాతినిధ్యాలు, పోరాటలు చేసినన ఫలితంగా నేడు సౌకర్యాలు అనుభవిస్తున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమయ్యేవారని సరైన వేతనాలు లేక కనీస సౌకర్యాలు, పెన్షన్ సౌకర్యం లేని సందర్భంలో ఉపాధ్యాయుల సమస్యలను తన సమస్యలుగా భావించి పది సంవత్సరాలు సంఘం విస్తరణ కొరకు, ఉపాధ్యాయుల సేవార్థం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, అలాంటి వారు ఆదర్శప్రాయులని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేష్, వివిధ మండలాల బాధ్యులు. గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, నవీన్, నర్సింహులు, నాగరాజు, శ్రీనివాస్, ఉప్పలయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్

నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్థిక శాఖ పరిధిలోని ఈ కుబేరులో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా ట్రెజరీల ముందు నిరసన ప్రదర్శన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఈనెల 28న హైదరాబాదులో మహా ధర్నాకు పిలుపు నిచ్చామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు పనిచేసిన కాలానికి ఒకటవ తేదీన జీతాలు పొందే హక్కును రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని, సంపన్న రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణలో పిల్లల చదువులు ఇంటి నిర్మాణము వైద్య చికిత్స అవసరాల కోసం జిపిఎఫ్‌లో ఉద్యోగి దాచుకున్న డబ్బును తీసుకోవడానికి కూడా 6 నుంచి 12 నెలల సమయం పట్టడం దయనీయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక అవసరాల కోసం సెలవులు, సరెండర్ చేసి నగదుగా మార్చుకునే బిల్లులు మంజూరు కావడానికి సంవత్సరం పొడవునా ఎదురుచూసే దుస్థితిని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చుల రియంబర్స్మెంట్ లోను, ఉద్యోగ విరమణ తర్వాత చెల్లించాల్సిన బిల్లులలోను తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. గతంలో ఈ రకమైన బిల్లులు వారం రోజులలోపు చెల్లించేవారనీ, ఇప్పుడు సంవత్సరం వరకు కూడా అతిగతి ఉండడం లేదని తెలిపారు. బిల్లుల చెల్లింపులో నెలల తరబడి జాప్యానికి స్వస్తి పలికి ప్రస్తుతం ఈ కుబేరులోనే పెండింగ్ బిల్లులన్నీ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఈ నెలాఖరులోపు పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 24న జనగామ కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.

అప్పారి వెంకటస్వామి సేవలు ఆచరణీయం

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ



నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయ ఉద్యమానికి వెలుగునిచ్చిన ధన్యజీవి అప్పారి వెంకటస్వామి అని ఆయన సేవలు ఆచరణీయమని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు.మంగళవారం యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారీ వెంకటస్వామి 22వవర్ధంతిని స్థానిక నలంద పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పాల్గొని వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమం పెడధోరణి పడుతున్న సమయంలో చీకటిలో కాంతిరేఖగా ఉపాధ్యాయ రంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి వెలుగునిచ్చిన ధన్యజీవి అప్పారి వెంకటస్వామి అని అన్నారు. ఆ నాడు మేనేజ్మెంట్లా వారీగా, క్యాడర్ వారీగా విచ్ఛిన్నమవుతున్న ఉపాధ్యాయలోకాన్ని ఏకం చేసి విశాల దృక్పథంతో 1974లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ సంఘాన్ని ఏర్పాటు చేసి సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, తన పదహారు సంవత్సరాల సర్వీస్‌ను త్యాగం చేసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వంతో పోరాడి సమస్యల పరిష్కారానికి వెంకటస్వామి చేసిన త్యాగం మరువలేనిదని గుర్తు చేశారు. ఆ నాడు వారు చేసిన పోరాటాల ఫలితమే మనం ఈ రోజు అనుభవిస్తున్న రాయితీలు, హక్కులు అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మన హక్కుల సాధనకు పనిచేయాలన్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ధనిక రాష్ట్రంలో వేతనాలకై పోరాటం చేయాల్సి రావడం సిగ్గుచేటని,నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, కోర్టు కేసులను పరిష్కరించి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, జిల్లా కార్యదర్శులు బిక్షపతి,వెంకన్న,నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, వంశీకృష్ణ ,జనార్ధన్, లింగరాజు, సోమయ్య, నరసింహస్వామి,రాయలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా రామంజపురం

ఎంపీపీ ఉమా మల్లారెడ్డి



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని రామంజపురం గ్రామం 100శాతం ఓడిఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దడంతో గ్రామస్థాయి అధికారులను ఎంపీపీ ఉమా మల్లారెడ్డి అభినందించారు. మంగళవారం గ్రామానికి ఒక బృందానికి 30 మందితో 7 బృందాలతో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 221 కుటుంబాలకు సర్వే చేయగా 221 కుటుంబాలకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకొని వాడకంలో ఉన్నట్లు బృందం సభ్యులు తెలిపినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటిల్లిపాది ఆరోగ్యానికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణంతో పాటు వాడడం వల్ల కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. గ్రామంలో మురుగునీరు రోడ్డుపై నిలవడంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ అప్సర్ పాషా, సర్పంచ్ నాగయ్య, ఏపీఎం సంజీవరావు, సీసీలు రమణమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుజన, విజయ్, మధు, అంగన్వాడి కార్యకర్తలు సునీత, మంజుల, ఆశాలు సైదమ్మ, సమత, వివో ఏ.మంజుల, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న...

ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-జనగామ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వరంగల్, జనగామకు అక్కడినుండి వివిధ ప్రాంతాలకు అక్రమంగా గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న 3 గురు గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు జనగామ డిసిపి సీతారాం తెలిపారు. మంగళవారం స్థానిక డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సీతారాం మాట్లాడుతూ జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను, వారి నుండి రెండు కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లాలోని తరిగేపుల మండల కేంద్రానికి చెందిన ఎండి జలీల్, కొడకండ్ల మండలం రెగ్యులర్ తండాకు చెందిన నవీన్, కొడకండ్ల మండలం మాన్సింగ్ తండాకు చెందిన చందులాల్ ఉన్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడిన వారిని నర్మెట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేశామన్నారు. గంజాయి మార్ఫింగ్ గుడుంబా తదితర మత్తు పదార్థాలను అమ్మేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న నర్మెట్ట సీఐ నాగబాబును, ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని డిసిపి అభినందించారు. ఈ సమావేశంలో జనగామఏసీపి దేవేందర్ రెడ్డి,సిఐ శ్రీనివాస్, బచ్చన్నపేట నర్మెట్ట ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.